# వాస్తవ నేస్తం

తెలుగు దిన పత్రిక

ప్రతి సిరా చుక్కలో - వాస్తవం పక్కా...








సంపుటి : 2 | సంచిక : 224 | బుధవారం 21 ఫిబ్రవరి 2024 | పేజీలు : 8 | వెల : 5/-

Published form Adilabad, Circulated by Hyderabad, Rangareddy, Medak, Sangareddy, Siddipet, Nalgonda, Medchal Malkajgiri




## నేను గైనకాలజిస్ట్‌ని

బిడ్డను తల్లి ఎలా చూసుకోవాలో నాకు తెలుసు: గవర్నర్ తమిళిసై

ఐఐటీ హైదరాబాద్ లో కార్యక్రమం

వర్చువల్ గా ముఖ్య అతిథిగా హాజరైన గవర్నర్ తమిళిసై

తెలంగాణ, పుదుచ్చేరిలను కవల పిల్లలతో పోల్చిన వైనం

హైదరాబాద్

ఐఐటీ హైదరాబాద్ లో జరిగిన ఓ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ వర్చువల్ గా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. నేను తెలంగాణ గవర్నర్ గా వచ్చినప్పుడు ఎలా పనిచేస్తానో అని... అసలు పనిచేస్తానో లేదో అని కొందరు అనుమానం వ్యక్తం చేశారని తెలిపారు. నేను గైనకాలజిస్ట్ ని... బిడ్డను తల్లి ఎలా చూసుకోవాలో నాకు తెలుసు అని స్పష్టం చేశారు. నాకు తెలంగాణతో పాటు పుదుచ్చేరి బాధ్యతలు కూడా అప్పగించారు... కవల పిల్లలు పుడితే ఎలా చూసుకోవాలో కూడా డాక్టర్ గా నాకు తెలుసు అని గవర్నర్ తమిళిసై పేర్కొన్నారు. డాక్టర్ తమిళిసై సౌందరరాజన్ ప్రస్తుతం తెలంగాణకు గవర్నర్ గా, పుదుచ్చేరికి లెఫ్టినెంట్ గవర్నర్ గా వ్యవహరిస్తుండడం తెలిసిందే.

# హస్తినలో సీఎం బిజీ బిజీ

- ఢిల్లీలో కేంద్రమంత్రి నితిన్ గడ్కరీతో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి భేటీ
- ఢిల్లీలో పర్యటిస్తున్న రేవంత్ రెడ్డి
- తెలంగాణలో రహదారుల అభివృద్ధి పనులపై గడ్కరీతో చర్చ
- రోడ్లకు సంబంధించి నిధుల కేటాయింపు పెంచాలని విజ్ఞప్తి
- గడ్కరీతో భేటీలో పాల్గొన్న భట్టి విక్రమార్క, కోమటిరెడ్డి

న్యూఢిల్లీ

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన ఢిల్లీ పర్యటనలో భాగంగా కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీని కలిశారు. రేవంత్ రెడ్డితో పాటు గడ్కరీతో సమావేశమైన వారిలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి కూడా ఉన్నారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ,ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క,రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిమంగళవారం నాడు కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ తో భేటీ అయ్యారు. తెలంగాణ రాష్ట్రంలో జాతీయ రహదారులు అభివృద్ధి, రాష్ట్రీయ రహదారులను జాతీయ రహదారులుగా గుర్తింపు సహా పలు కీలక అంశాలపై చర్చ జరిపారు. తెలంగాణ లోని 15 రాష్ట్రీయ రహదారులను జాతీయ రహదారులుగా అప్ గ్రేడ్ చేయాలని విజ్ఞప్తి చేసారు. హైదరాబాద్ శ్రీశైలం ఫోర్ లైన్ ఎలివేటెడ్ కారిడార్, హైదరాబాదు కల్వకుర్తి రహదారి నీ నాలుగు వరుసల గా అభివృద్ధి చేయడం, రీజినల్ రింగ్ రోడ్డు దక్షిణ భాగం అభివృద్ధి, హైదరాబాద్ విజయవాడ జాతీయ రహదారిని ఆరువరుసల విస్తరించడం పై గడ్కరీ తో రేవంత్ రెడ్డి , మల్లు భట్టి విక్రమార్క, కోమటిరెడ్డి వెంకటరెడ్డి చర్చ జరిపారు. సీఆర్ఐఎఫ్ నుండి తెలంగాణ కు నిధుల కేటాయింపు పెంచాలనీ విజ్ఞప్తి చేసారు. నల్గొండలో ట్రాన్స్పోర్ట్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ ఏర్పాటు చేయాలని,నల్గొండ పట్టణానికి బైపాస్ రోడ్డు మంజూరు చేయాలని నితిన్ గడ్కరీ కి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ప్రత్యేక విజ్ఞప్తి చేసారు. తెలంగాణలో నేషనల్ హైవేల నిర్మాణం, ప్రాంతీయ రింగ్ రోడ్, రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన రోడ్ల అభివృద్ధి, సిర్పూర్-కాగజ్ నగర్ నేషనల్ హైవే, భువనగిరి రహదారి, ఇతర అభివృద్ధి ప్రాజెక్టులను -మిగతా3లో



# అన్నీ లోక్‌సభ స్థానాలే లక్ష్యం

- విజయ సంకల్ప యాత్రలు చేపట్టిన బీజేపీ
- తెలంగాణలో పది సంవత్సరాలుగా అధికారంలో ఉన్నా.. పేద వారికి ఇల్లు కట్టించ లేకపోయారు
- విజయ సంకల్ప యాత్ర ప్రారంభించిన కిషన్‌రెడ్డి
- 'గతంలో బీఆర్ఎస్ చేసిందేమీ లేదు
- కాంగ్రెస్ చేయబోయేది ఏమీ లేదు
- బీజేపీపై ప్రజలకు విశ్వాసం ఉంది
- ఒంటరిగా పోటీ చేసి మెజార్టీ ఎంపీ సీట్లు గెలుస్తాం.



హైదరాబాద్

తెలంగాణలో బీజేపీ విజయ సంకల్ప యాత్రలు చేపట్టింది. ఇందులో భాగంగా.. తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు కృష్ణమ్మ యాత్రను మక్తల్ కృష్ణ గ్రామంలో కేంద్రమంత్రి పురుషోత్తం రూపాలతో కలిసి కిషన్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 2013లో ఇదే కృష్ణా నుంచి తెలంగాణ పోరు యాత్ర ప్రారంభించామని తెలిపారు. ఆ తర్వాత కాంగ్రెస్ మెడలు వంచి తెలంగాణ తెచ్చామని చెప్పారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణ అన్ని పార్లమెంట్ స్థానాలు బీజేపీ గెలవాలి అని శపథం చేస్తూ మళ్లీ ఇక్కడి నుంచే విజయ సంకల్ప యాత్ర చేస్తున్నామని -మిగతా3లో



## రాజ్యసభకు సోనియా గాంధీ ఏకగ్రీవ ఎన్నిక

- రాజస్థాన్ నుంచి రాజ్యసభకు సోనియా గాంధీ ఏకగ్రీవం
- అదే రాష్ట్రం నుంచి నామినేషన్ వేసిన బీజేపీ నేతలు చున్నీలాల్ గరాసియా, మదన్ రాథోడ్ కూడా ఏకగ్రీవం
- లోక్‌సభ ఎంపీగా 6 పర్యాయాలు పనిచేసిన సోనియా గాంధీ..

## కాంగ్రెస్ దే హవా

తెలంగాణలో లోక్‌సభ ఎన్నికలపై

పీపుల్స్ పల్స్ - సౌత్ ఫస్ట్ సర్వే

కాంగ్రెస్ కు 8 నుంచి 10 సీట్లు వస్తాయన్న సర్వే

3 నుంచి 5 స్థానాలకే పరిమితం కానున్న బీఆర్ఎస్

బీజేపీకి 2 నుంచి 4 స్థానాలు



హైదరాబాద్

తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ... రానున్న లోక్ సభ ఎన్నికల్లో సైతం సత్తా చాటబోతోందని పీపుల్స్ పల్స్ - సౌత్ ఫస్ట్ సర్వే తెలిపింది. మొత్తం 17 లోక్ సభ స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ 8 నుంచి 10 స్థానాలను కైవసం చేసుకుంటుందని సర్వేలో తేలింది. బీఆర్ఎస్ పార్టీకి 3 నుంచి 5 స్థానాలు... బీజేపీకి 2 నుంచి 4 -మిగతా3లో

# కుటుంబ రాజకీయాల వల్ల ఎక్కువగా నష్టపోయింది యువతనే

- 32 వేల కోట్ల రూపాయల విలువైన ప్రాజెక్టులను ప్రారంభించిన ప్రధాని
- జమ్ముకశ్మీర్‌ను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తాం
- త్వరలో వికసిత్ కశ్మీర్‌కల సాకారం అవుతుంది.. మోదీ గ్యారెంటీ అంటే ఇలా ఉంటుంది
- కొన్నేళ్లుగా జమ్ము కశ్మీర్‌ను ఎవరూ పట్టించుకోలేదు



# మెదడులో చిప్ పనిచేస్తోంది..
# నిజమవుతున్న మస్క్ కల!

న్యూరాలింక్ ఇటీవల మనిషి మెదడులో చిప్ అమర్చింది. ఆ చిప్ కలిగిన మనిషి ఇప్పుడు పూర్తిగా కోలుకుంటున్నట్లు, వారి ఆలోచనల ద్వారా కంప్యూటర్ మౌస్‌ను నియంత్రించగలుగుతున్నట్లు స్టార్టప్ వ్యవస్థాపకుడు 'ఇలాన్ మస్క్' (%జుశ్రీశీఅ వీబంఎ%) వెల్లడించారు. మెదడులో చిప్ కలిగిన వ్యక్తి పూర్తిగా కోలుకుంటున్నట్లు మాత్రమే కాకుండా.. పురోగతి కూడా కనిపిస్తోందని తెలిపారు. ఆ వ్యక్తి కేవలం ఆలోచించడం ద్వారా స్క్రీన్ చుట్టూ మౌస్ కదిలించగలడని, వీలైనన్ని ఎక్కువ మౌస్ బటన్ క్లిక్‌లను పొందడానికి ఇప్పుడు న్యూరాలింక్ ప్రయత్నిస్తోందని మస్క్ వెల్లడించారు. సెప్టెంబరులో హ్యూమన్ ట్రయల్ రిక్రూట్‌మెంట్ కోసం ఆమోదం పొందిన తర్వాత సంస్థ గత నెలలో మొదటిసారి మనిషి మెదడులో చిప్‌ను విజయవంతంగా అమర్చింది. మెదడులోకి ఒక ప్రాంతంలో ఆపరేషన్ చేసి చిప్ అమర్చినట్లు వెల్లడించారు. మనిషి మెదడులో చిప్ అమర్చడానికి ప్రధాన ఉద్దేశ్యం ప్రజలు తమ ఆలోచనలను ఉపయోగించి కంప్యూటర్ కర్సర్ లేదా కీబోర్డ్‌ను నియంత్రించేలా చేయడమే అని చెబుతున్నారు. అంతే కాకుండా నాడీ సమస్యలు, వెన్నుపూసకు గాయాలు, పక్షవాతం వంటి వాటివల్ల కాళ్లు, చేతులు పూర్తిగా లేదా పాక్షికంగా చచ్చుబడ్డ రోగుల్లో స్పర్శ, కదలికలను ఈ చిప్ మెరుగుపరిచే వీలుంది. డిమెన్షియా, అల్జీమర్స్, పార్కిన్‌సన్స్ వ్యాధి, మానసిక సమస్యల చికిత్స



కోసం ఇది ఉపయోగపడుతుంది. మనిషి మెదడులో చిప్ అమర్చడం అనేది ఇలాన్ మస్క్ కల. దీని కోసం గత కొన్ని రోజుల నుంచి ప్రయత్నిస్తూనే ఉన్నారు. ఆఖరికి కావాల్సిన అనుమతులు పొంది మెదడులో చిప్ అమర్చారు. ప్రస్తుతం ఇది సక్సెస్ దిశగా అడుగులు వేస్తోంది. రానున్న రోజుల్లో దీని ప్రభావం ఎలా ఉంటుందనేది తెలుస్తుంది.

## ఆతడు రూ.2,800 కోట్ల జాక్ పాట్ కొట్టాడు....



అమెరికాలో ఆసక్తికర సంఘటన చోటుచేసుకుంది. వాషింగ్టన్ డీసీకి చెందిన జాన్ చీక్స్ అనే వ్యక్తికి రూ.2,800 కోట్ల జాక్ పాట్ తగిలింది. అయితే లాటరీ వచ్చింది అతడి నెంబర్లకు కాదని, పొరబాటున అతడి నెంబర్లు ప్రచురించారని సదరు లాటరీ కంపెనీ ప్రకటించింది. జాన్ చీక్స్ గతేడాది జనవరి 6న పవర్ బాల్ అండ్ డీసీ లాటరీ టికెట్ కొన్నాడు. మొదట జాన్ చీక్స్ వద్ద ఉన్న లాటరీ టికెట్ నెంబరుకు లాటరీ తగిలిందన్న కంపెనీ... ఆ తర్వాత మరో ప్రకటన చేసింది. అయితే, జాన్ చీక్స్ మాత్రం ఒప్పుకోవడంలేదు. తానే లాటరీ విజేతనని, తనకు రూ.2,800 కోట్లు చెల్లించాల్సిందేనని అంటున్నాడు. ఈ క్రమంలో జాన్ చీక్స్ తన లాటరీ టికెట్ తో లాటరీ అండ్ గేమింగ్ కార్యాయంలో ఫిర్యాదు చేయగా, అతడి ఫిర్యాదును సదరు సంస్థ తిరస్కరించింది. అతడి టికెట్ సరైనది కాదని, విజేతగా అతడి లాటరీ టికెట్ చెల్లుబాబు కాదని, అందుకే లాటరీ తిరస్కరించామని సదరు కంపెనీ వివరణ ఇచ్చిందని లాటరీ అండ్ గేమింగ్ కార్యాలయం తెలిపింది. అంతేకాదు, లాటరీ కంపెనీ ఏజెంట్ ఒకరు తన పట్ల ప్రవర్తించిన తీరుతో జాన్ చీక్స్ ఆగ్రహానికి గురయ్యాడు. ఇక నీ టికెట్ చెల్లదు... తీసుకెళ్లి చెత్తబుట్టలో వేయి... అదిగో చెత్తబుట్ట అక్కడుంది అని ఆ ఏజెంట్ హేళనగా మాట్లాడాడని వివరించాడు. కాగా, లాటరీ కంపెనీ తీరు పట్ల మండిపడుతున్న జాన్ చీక్స్... ఎనిమిది వేర్వేరు అభియోగాలతో సదరు లాటరీ కంపెనీపై దావా వేశాడు. వడ్డీతో కలిపి తనకు రూ.2,800 కోట్లకు పైగా నగదు రావాలని, ఆ మేరకు లాటరీ కంపెనీపై చర్యలు తీసుకోవాలని కోర్టును కోరాడు.

## రాజ్యసభకు సోనియా గాంధీ ఏకగ్రీవ ఎన్నిక



**జైపూర్:** కాంగ్రెస్ సీనియర్ నేత సోనియా గాంధీ రాజస్థాన్ నుంచి రాజ్యసభకు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అదే రాష్ట్రం నుంచి నామినేషన్ వేసిన బీజేపీ నేతలు చున్నీలాల్ గరాసియా, మదన్ రాథోడ్ కూడా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. రాజ్యసభ ఎన్నికల నామినేషన్ల ఉపసంహరణ గడువు మంగళవారం సాయంత్రం ముగిసింది. రాష్ట్రంలో మూడు స్థానాలకు బరిలో ముగ్గురే మిగలడంతో ఎన్నిక ఏకగ్రీవమైంది. లోక్‌సభ ఎంపీగా 6 పర్యాయాలు పనిచేసిన సోనియా గాంధీ.. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్‌కు చెందిన జైపూర్ నుంచి తొలిసారి రాజ్యసభకు ఎన్నికయ్యారు. కాగా సోనియా 2006 నుంచి రాయ్‌బరేలీ నుండి లోక్‌సభకు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. 2019 ఎన్నికల్లోనూ అమెథీలో రాహుల్ ఓడిపోయినప్పటికీ సోనియా రాయ్‌బరేలీ స్థానాన్ని గెలుచుకొని ఉత్తరప్రదేశ్‌లో కాంగ్రెస్ గెలుచుకున్న ఏకైక స్థానంగా నిలిచింది.

## కుటుంబ రాజకీయాల వల్ల ఎక్కువగా నష్టపోయింది యువతనే


**ఢిల్లీ:** కొన్నేళ్లుగా జమ్ము కశ్మీర్‌ను ఎవరూ పట్టించుకోలేదని.. ఇవాళ ఇక్కడి నుంచి అభివృద్ధి పనుల్ని ప్రారంభించడం సంతోషంగా ఉందని దేశ ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. మంగళవారం జమ్మూ నుంచి ఐఐటీ, ఐఐఎం, నవోదయ లాంటి విద్యాసంస్థలను ప్రారంభించి జాతికి అంకితం చేశారాయన. దేశంలోని 20 కొత్త కేంద్రీయ విద్యాలయాలు, 13 కొత్త నవోదయ విద్యాలయ భవనాలను కూడా మోదీ ప్రారంభించారు. జమ్ము కశ్మీర్ నుంచి ఇలాంటి కార్యక్రమం ప్రారంభించడం సంతోషంగా ఉంది. కొన్నేళ్లుగా జమ్ముకశ్మీర్ అభివృద్ధిని ఎవరూ పట్టించుకోలేదు. కుటుంబ రాజకీయాలు చేసేవాళు .. వాళ్లకు లబ్ధి కలిగేలా మాత్రమే వ్యవహరిస్తారు. జమ్ముకశ్మీర్‌ను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తాం. త్వరలో వికసిత్ కశ్మీర్‌కల సాకారం అవుతుంది. మోదీ గ్యారెంటీ అంటే ఇలా ఉంటుంది అని అన్నారాయన. జమ్మూకశ్మీర్ అనేక దశాబ్దాలుగా రాజవంశ రాజకీయాల బాధితురాలిగా ఉందన్నారు. వంశపారంపర్య రాజకీయాలు చేస్తున్న వారు తమ ప్రయోజనాల కోసం మాత్రమే చూసుకున్నారు తప్ప మీ ప్రయోజనాలను పట్టించుకోలేదని పేర్కొ?న్నారు. వంశపారంపర్య రాజకీయాల వల్ల ఎక్కువగా నష్టపోయింది యువతేనని వెల్లడించారు. తమ కుటుంబం గురించి మాత్రమే ఆలోచించే వ్యక్తులు మీ కుటుంబం గురించి చింతించరని చెప్పారు. ఆర్టికల్ 370ని ప్రధాని మోదీ గోడతో పోల్చారు. ఆ గోడను బీజేపీ ప్రభుత్వం తొలగించిందని చెప్పారు. ఇప్పుడు జమ్మూ కాశ్మీర్ సమతుల్య అభివృద్ధి దిశగా కొనసాగుతోందన్నారు. ఈరోజు వందలాది మంది యువతకు ప్రభుత్వ నియామక పత్రాలు అందజేశామని మోదీ గుర్తు చేశారు. ఈ క్రమంలోనే జమ్మూకశ్మీర్ ఈ వంశపారంపర్య రాజకీయాల నుంచి విముక్తి లభిస్తుందన్న సంతృప్తి ఉందన్నారు. జమ్మూకశ్మీర్ కు ప్రధానమంత్రి నరేంద్రమోదీ మంగళవారం భారీ కానుకలు అందించారు.

# భారత్ ప్రయోజనాలను రష్యా ఎప్పుడూ దెబ్బతీయదు



**న్యూఢిల్లీ:** భారత్-రష్యా మధ్య సంబంధాలు చాలా స్థిరంగా, స్నేహపూర్వకంగా ఉంటాయని భారత విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ వెల్లడించారు. భారత ప్రయోజనాలను రష్యా ఎప్పుడూ దెబ్బతీయదని స్పష్టం చేశారు. జర్మనీకి చెందిన వార్త పత్రికతో కేంద్రమంత్రి జైశంకర్ మాట్లాడారు. ఉక్రెయిన్‌లో రష్యా యుద్ధాన్ని ముగించాలని పశ్చిమ దేశాలు ఒత్తిడి చేస్తున్న వేళ ఇరు దేశాల మధ్య స్నేహ సంబంధాలను జైశంకర్ మరోసారి గుర్తు చేశారు. 'పూర్వపు అనుభావా లతోనే ప్రతి ఒక్కరూ మంచి స్నేహ సంబంధాన్ని కొనసాగి స్తారు. నాకు తెలిసినవరకు భారత దేశానికి స్వాతంత్రం రాక ముందు నుంచి భారత్-రష్యా మధ్య సన్నిహిత సంబంధాలు ఉన్నాయి. అదేవిధంగా భారత్-రష్యా ఇరు దేశాలు కూడా ప్రయోజనాలు దెబ్బతీసేలా వ్యవహరించలేదు. ఇరు దేశాల మధ్య స్థిరమైన, చాలా స్నేహిపూరిత సంబంధాలు ఉన్నాయి. ఈ అనుభావాల రీత్యా మాస్కోతో భారత్ స్నేహబంధం బలంగా ఉంది' అని విదేశాంగ మంత్రి జై.శంకర్ పేర్కొన్నారు. రష్యా వద్ద భారత్ ముడి చమురు కొనుగోలు విషయంపై కేంద్రమంత్రి జైశంకర్ స్పందించారు. 'రష్యా నుంచి ముడి చమురరు కొనగోలు చేయకుండా ప్రతి ఒక్కరూ.. ఇతర దేశాల మీద ఆధారపడితే.. ఇతర దేశాల్లో చమురుపై డిమాండ్ అధికమై ధరలు పెరిగేవి'అని తెలిపారు. ఉక్రెయిన్‌పై ఫిబ్రవరి, 2022 నుంచి రష్యా యుద్ధం చేస్తున్న విషయం తెలిసిందే. అయితే అప్పటి నుంచి అమెరికా, యూరోపియన్ దేశాలు రష్యా ముడి చమురు కొనుగోళ్లపై ఆంక్షలు విధించిన విషయం తెలిసిందే. భారత్ మాత్రం రష్యా వద్ద చమురు కొనుగోళ్లు ఆపకపోవటం గమనార్హం. ఇక.. ఉక్రెయిన్‌పై యుద్ధం చేస్తున్న రష్యా విషయంలో భారత్ జోక్యం చేసుకుంటే రష్యా యుద్ధాన్ని ఆపే అవకాశం ఉందని ప్రపంచవ్యాప్తంగా చర్చ జరిగిన విషయం తెలిసిందే.

## త్వరలోనే ఏఐతో ఆ ముప్పు! నిపుణుల హెచ్చరిక ఇదే..



**కాలిఫోర్నియా:** కీడెంచి మేలు ఎంచా లంటారు పెద్దలు. కానీ జనరేటివ్ ఏఐ(ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్) విషయంపై అందరూ చేస్తోంది దాంతో వచ్చే మేళ్ల గురించిన చర్చే. ఈ అత్యాధునిక టెక్నాలజీతో భవిష్యత్తులో ఎదురయ్యే సవాళ్లపై ఎవరూ ఆలోచించడం లేదు. అయితే మెషిన్ ఇంటెలిజెన్స్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ వ్యవస్థాపకుడు ఎలిజర్ యడ్కోవ్‌స్కీ మాత్రం ఈ కోణంలో ఆలోచించి మానవాళికి ఏఐతో ఏ రేంజ్‌లో ముప్పు పొంచి ఉందో చెబుతున్నాడు. గార్డియన్ పత్రికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఏఐకి సంబంధించి యడ్కోవ్‌స్కీ ఒక సంచలన విషయం వెల్లడించాడు. మరో రెండేళ్లు లేదంటే ఐదేళ్లు, మరీ అడిగితే ఓ పదేళ్లు మాత్రమే మానవాళికి మిగిలి ఉన్న గడువని చెప్పాడు. మిగిలిన గడువు అని యడ్కోస్కీ వాడిన పదానికి ఆయనను ఇంటర్వ్యూ చేసిన టామ్ లామంట్ అర్థం చెప్పే ప్రయత్నం చేశాడు. టర్మినేటర్, మ్యాట్రిక్స్ సినిమాల్లో చూపించినట్లు మెషీన్లతోనే అంతం అని లామంట్ వివరించాడు. భవిష్యత్తులో భారీ సంఖ్యలో ఉద్యోగాలు పోతాయని చాలా మంది ఏఐని విమర్శిస్తున్న విషయం తెలిసిందే. అయితే యడ్కోవ్‌స్కీ మాత్రం ఒక అడుగు ముందుకేసి ఏఐతో ఏకంగా మానవాళికే ముప్పు అని అతని స్టైల్‌లో హెచ్చరించాడు. గతంలోనూ డేటా సెంటర్ల విషయంలో బాంబింగ్ డేటా సెంటర్లనే పదాన్ని ఈయన వాడాడు. అయితే దీని విషయంలో కొద్దిగా పునరాలోచనలో పడ్డానని కూడా అతడే తర్వాత చెప్పడం గమనార్హం.

# చండీగఢ్ మేయర్ ఎన్నికపై సుప్రీంకోర్టు సంచలన తీర్పు




**న్యూఢిల్లీ:** చండీగఢ్ మేయర్ ఎన్నిక వివాదంపై సుప్రీంకోర్టు సంచలన తీర్పు వెల్లడించింది. గత నెలలో జరిగిన చండీగఢ్ మేయర్ ఎన్నిక ఫలితాలు చెల్లవని సుప్రీంకోర్టు ప్రకటించింది. రిట్రైనింగ్ అధికారి చట్ట విరుద్ధంగా వ్యహరించారన్న సర్వోన్నత న్యాయస్థానం .. ఆప్ కౌన్సిలర్ కుల్దీప్ కుమార్‌ను చండీగఢ్ మేయర్‌గా ప్రకటించింది. మేయర్‌ఎ న్నికలో అక్రమాలు జరిగాయంటూ దాఖలైన పిటిషన్లపై సీజేఐ డీవీ చంద్రచూడ్ నేతృత్వంలోని జేబీ పార్దీవాలా, జస్టిస్ మనోజ్ మిశ్రాల ధర్మాసనం మంగళవారం మరోసారి విచారణ జరిపింది. ఈ మేరకు రిటర్నింగ్ అధికారిపై తీవ్రంగా విరుచుకుపడింది. ఉద్దేశపూర్వకంగానే అనిల్ మసీహ్ 8 బ్యాలెట్ పేపర్లను కొట్టివేశారని మండిపడింది. అంతకముందు మేయర్ ఎన్నికల ఓట్లను రీకౌంటింగ్ చేయాలని సర్వోన్నత న్యాయస్థానం ఆదేశించింది. రిటర్నింగ్ అధికారి చెల్లని ఓట్లుగా ప్రకటించి పక్కకు పెట్టిన ఆమ్ ఆద్మీ పార్టీకి చెందిన ఎనిమిది బ్యాలెట్ పేపర్లను కూడా లెక్కించాలని ఆదేశించింది. ఈ మేరకు చెల్లుబాటు కాని ఎనిమిది బ్యాలెట్ పత్రాలను సుప్రీంకోర్టు పరిశీలించింది. అనంతరం ఆ 8 ఓట్లను కూడా లెక్కలోకి తీసుకుని.. వాటితో కలిపి మరోసారి మొత్తం ఓట్ల లెక్కింపు చేపట్టాలని ఆదేశాలు జారీ చేసింది. దాని ప్రకారం అత్యధిక ఓట్లు వచ్చిన అభ్యర్థిని చండీగఢ్ మేయర్‌గా ప్రకటించాలని తెలిపింది. తాజాగా ఆప్ అభ్యర్థి కుల్దీప్ కుమార్‌ను చండీగఢ్ మేయర్‌గా ప్రకటించడంతో ఈవివాదానికి తెరపడింది. కాగా జనవరి 30న జరిగిన ఈ ఎన్నికల్లో ఆమ్ ఆద్మీ పార్టీకి చెందిన కుల్దీప్ కమార్‌ను ఓడించి మనోజ్ సోంకర్ మేయర్‌గా గెలుపొందారు. బీజేపీకి 16 ఓట్లు రాగా.. కాంగ్రెస్ ఆప్‌కు సంబంధించి ఉమ్మడి అభ్యర్థి కుల్దీప్ సింగ్‌కు 12 ఓట్లు సాధించారు. అయితే ఆప్ అభ్యర్థికి వచ్చిన 8 ఓట్లు చెల్లవని ఎన్నికల రిటర్నింగ్ అధికారి అనిల్ మసీహ్ ప్రకటించారు. దీంతో బీజేపీ అభ్యర్థి మనోజ్ సోంకర్ విజయం సాధించారు. ఈ క్రమంలోనే ఆ అధికారి బ్యాలెట్ పత్రాలను తారుమారు చేసిన వీడియో ఒకటి బయటకు వచ్చింది. బ్యాలెట్ పేపర్లను మార్కింగ్ చేస్తూ రిటర్నింగ్ అధికారి అనిల్ మసీహ్ కెమెరాకు చిక్కారు. దీంతో ఆప్ కౌన్సిలర్ సుప్రీంను ఆశ్రయించారు. అయితే సుప్రీంకోర్టులో విచారణ చేపట్టిన నేపథ్యంలో ఆదివారం సోంకర్ మేయర్ పదవికి రాజీనామా చేశారు. అనంతరం ఆప్‌కు చెందిన ముగ్గురు కౌన్సిలర్లు బీజేపీలో చేరారు.

## బెంగాల్ సర్కార్‌పై హైకోర్టు సీరియస్



**కోల్‌కతా:** పశ్చిమ బెంగాల్‌లోని సందేశ్‌ఖాలీలో చోటు చేసుకున్న అశాంతి విషయంలో కోల్‌కతా హైకోర్టు సీరియస్ అయింది. సీఎం మమతా బెనర్జీ ప్రభుత్వంపై అసహనం వ్యక్తం చేసింది. ఈ ఘటనకు సంబంధించిన కేసును మంగళవారం కోల్‌కతా హైకోర్టు విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా సందేశ్‌కాలీ ఘటనపై ఆరోపణలు ఎదుర్కొంటున్న టీఎంసీ నేత షాజాహాన్ షేక్ పరారీలోనే ఉండటానికి వీలులేదు. రాష్ట్ర ప్రభుత్వం కూడా ఆయన్ను సమర్థించకూడదని పేర్కొంది. సందేశ్‌ఖాలీని సందర్శించేందుకు అనుమతి ఇవ్వాలని బీజేపీ నేత సువేందు అధికారి అభ్యర్థించారు. ఆయన విజ్ఞప్తిపై ప్రధాన న్యాయమూర్తి టీఎస్ శివజ్ఞానం స్పదించారు. సందేశ్‌కాళీ ప్రాంతంలోని మహిళలు చేసిన ఆరోపణలను హైకోర్టు గుర్తించిందని తెలిపారు. 'మేము అక్కడి మహిళలకు సంబంధించి బాధలను చూశాం. ఆ ప్రాంతంలోని మహిళలు సమస్యలపై నిరసన తెలిపారు. అక్కడ కొంత భూమి ఆక్రమణకు గురైంది. ఈ కేసులో ప్రాథమికంగా ఆరోపణలు ఎదుర్కొంటున్న టీఎంసీ నేత షాజాహాన్ షేక్ పరారీలోనే ఉండటానికి వీలులేదు. రాష్ట్రం ప్రభుత్వం కూడా విషయాన్ని సమర్థించదు. ఆయన లొంగిపోవాలి. ఆయన చట్టాన్ని ధిక్కరించడం సాధ్యం కాదు'అని ప్రధాన న్యాయమూర్తి అన్నారు. 'నేరాలకు పాల్పడిన వ్యక్తి పరారీలో ఉన్నాడు. ఆయన రక్షించబడుతున్నాడో? లేదో? మాకు తెలియదు. రాష్ట్ర పోలీసులు మాత్రం పలు ఘటనల్లో కీలకంగా ఉ?న్న షాజాహాన్ షేక్‌ను అరెస్ట్ చేయలేకపోయారు' అని ప్రధాన న్యాయమూర్తి తెలిపారు.

# అన్నీ లోక్‌సభ స్థానాలే లక్ష్యం

-మొదటి పేజీ తరువాయి



ఆయన పేర్కొన్నారు. తెలంగాణలో పది సంవత్సరాలుగా అధికారంలో ఉన్నా.. పేద వారికి ఇల్లు కట్టించ లేకపోయారని గత ప్రభుత్వంపై మండిపడ్డారు. కానీ దేశంలో ఎన్నో కోట్ల మందికి ప్రధాని మోడీ సొంత ఇళ్లు కట్టించారని తెలిపారు. మన రాష్ట్రంలో చాలా మందికి మోడీ పైసలు, మోడీ బియ్యం వస్తున్నాయని చెప్పారు. తెలంగాణలో జాతీయ రహదారులు తప్పా.. మిగతా రోడ్లు లేవని అన్నారు. గత కేసీఆర్ ప్రభుత్వం కాయా, పీయా చలేగాయా అన్నట్లు వ్యవహరించిందని దుయ్యబట్టారు. గత ప్రభుత్వం దొరికింది మింగారు.. ఇప్పుడు వచ్చిన ప్రభుత్వం ఏది దొరుకుతుంది మింగుదం అని చూస్తున్నారని విమర్శించారు. తెలంగాణలో అక్రమంగా సంపాదించి.. పార్లమెంట్ ఎన్నికల్లో ఖర్చు పెట్టాలని రాహుల్ గాంధీ చూస్తున్నారని తెలిపారు. తెలంగాణలో కుటుంబ పాలనను ఇంటికి పంపితే.. రాహుల్ గాంధీ దోచుకోవాలని చూస్తున్నారని అన్నారు.కేంద్ర మంత్రి పురుషోత్తం రూపాలా మాట్లాడుతూ.. కేంద్రంలో మోడీ అధికారంలో లేకుంటే చాలా ఇబ్బందులు ఉండేవని అన్నారు. 500 సంవత్సరాలుగా పోరాడుతున్న రాముని గుడిని అయోధ్యలో కట్టుకున్నాం.. అయోధ్యలో రామ మందిర్ నిర్మాణం బీజేపీ, మోడీ వల్లే జరిగిందని అన్నారు. తెలంగాణలో కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో విజయ సంకల్ప యాత్రలు జరుగుతున్నాయని.. తెలంగాణలో అన్ని పార్లమెంట్ సీట్లపై కాషాయ జెండా ఎగరాలని పురుషోత్తం రూపాలా తెలిపారు.

అందుకే... మూడోసారి మోడీ ప్రధాని కావాలి

మహబూబ్‌నగర్, ప్రజలు మూడోసారి మోడీ ప్రధాని కావాలని కోరుకుంటున్నారని కేంద్రమంత్రి, తెలంగాణ బీజేపీ చీఫ్ కిషన్ రెడ్డి అన్నారు. మంగళవారం జిల్లాలో నిర్వహించిన విజయసంకల్ప యాత్రలో కిషన్‌రెడ్డి మాట్లాడుతూ.. కేంద్రంలో మోడీ అవినీతి రహితపాలన అందిస్తున్నారన్నారు. దేశవ్యాప్తంగా ప్రధాని మోడీ పదేళ్లలో 4 కోట్ల ఇళ్లు కట్టించటం జరిగిందన్నారు. దురదుష్టవశాత్తు తెలంగాణలో బీఆర్ఎస్ వైఖరి వల్ల ఇళ్ల నిర్మాణం ఆశించిన స్థాయిలో జరగలేదని అన్నారు. నిరుపేదలు వైద్య కోసం ఇబ్బందులు పడకుండా కేంద్రం చర్యలు చేపడుతుందన్నారు. పేదల కోసం మోడీ అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని చెప్పారు. "గతంలో తెలంగాణలో కేసీఆర్ కుటుంబం ఖానా.. పీయా.. చెలేగయా.. ఇప్పుడు తెలంగాణ సంపదను దోచుకుని లోక్‌సభ ఎన్నికల్లో గెలవాలని కాంగ్రెస్ చూస్తోంది" అంటూ ఆరోపించారు. కాంగ్రెస్ హయాంలో టెర్రరిస్టులు, ఉగ్రవాదులు పెట్రేగిపోయారన్నారు. నేడు ఉగ్రవాదాన్ని మోడీ ఉక్కుపాదంలో అణచివేయటంతో దేశం ప్రశాంతంగా ఉందన్నారు. వచ్చే లోక్‌సభ ఎన్నికలు దేశానికి సంబంధించిన ఎన్నికలనే విషయాన్ని జనాలు గమనించాలన్నారు. పిల్లల, దేశ ప్రజల ఉజ్వల భవిష్యత్ కోసం మోడీ మూడోసారి ప్రధాని కావాలని ఆకాంక్షించారు. రాష్ట్రంలో కరెంటు బిల్లులు కట్టవద్దని రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చారని.. కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండు దొంగపార్టీలే, కుటుంబ పార్టీలే అంటూ కిషన్‌రెడ్డి వ్యాఖ్యలు చేశారు.

# నాని స్థానంలో మండలి హనుమంతరావు ?



**విజయవాడ :** గుడివాడ ఎమ్మెల్యే కొడాలి నానికి వైసీపీ లో ఎదురు లేదు. సీఎం జగన్ వద్ద మంచి పలుకుబడి ఉంది. కానీ ఇప్పటి వరకు ఆయనకు టిక్కెట్ ఖరారుచేయలేదు. అలాగని వేరే అభ్యర్థి పేరు బయటకు రాలేదు. కానీ ఇప్పుడు కొత్తగా వేరే అభ్యర్థి పేరు వినపిస్తోంది. మండలి హనుమంత రావు అనే నేతకు గుడివాడ టిక్కెట్ ఇవ్వబోతన్నారన్న ప్రచారం జరుగు తోంది. గుడివాడ వైసీపీ అభ్యర్థిగా ఎంపిక కాబోతున్న హనుమంతరావుకు శుభాకాంక్షలంటూ ప్రధాన కూడళ్లలో బ్యానర్లు వెలిశాయి. వైసీపీ జిల్లా ఉపాధ్యక్షుడు మండలి హనుమంతరావుకు సీఎంఓ నుంచి పిలుపు వచ్చిందంటు ఫోన్లలో వైసీపీ నేతల గుసగుసలాడుకుంటున్నారు. హనుమంతరావుకు శుభాకాంక్షలు చెబుతూ సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతోంది. దివంగత వైఎస్ఆర్ కుటుంబానికి వీర విధేయుడుగా హనుమంతరావుకు గుర్తింపు ఉంది. పట్టణంలో ఏర్పాటైన బ్యానర్లు రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చకు దారితీసింది. గుడివాడ వైసీపీలో గందరగోళం నెలకొనడంతో అధికార పార్టీ అప్రమత్తమైంది. రాష్ట్రవ్యాప్తంగా ఫ్లెక్సీలు సంచలనంగా మారడంతో మండలి హనుమంతరావు పేరుతో ఉన్న ఫ్లెక్సీలను పోలీసులు తొలగించారు. గుడివాడ ప్రధాన కూడలిలో ఫ్లెక్సీలు వెలిసిన గంటలోపే వాటిని తొలగించారు. కొడాలి నాని ఆదేశాలతోనే ఫ్లెక్సీలు తొలగించారని మండల హనుమంతరావు వర్గీయులు ఆరోపిస్తున్నారువ్యతిరేకత ఉన్న అభ్యర్థుల్ని పూర్తి స్థాయిలో మారుస్తానని తనకు ఎంత దగ్గర అయినప్పటికీ .. పార్టీని ఓడగొట్టుకోలేనని గడప గడపకూ కార్యక్రమం సమీక్షల సందర్భంగా సీఎం జగన్ చాలా సార్లు చెప్పారు. కొడాలి నాని.. గడప గడపకూ కార్యక్రమాన్ని సీరియస్ గా తీసుకోలేదని పార్టీ మీటింగ్‌లో చాలా సార్లు ? ప్యాక్ ప్రతి?ధులు చెప్పినట్లుగా ప్రచారం జరిగింది. అయితే కొడాలి నాని మాత్రం.. తనదైన శైలిలో రాజకీయాలు చేసుకుంటున్నారు. ఆయనకు ధీటైన నేత గుడివాడ వైసీపీలో లేరు. కొడాలి నాని వైసీపీలో చేరిన తర్వాత అందరూ సైలెంట్ అయిపోయారు. వైసీపీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ప్రత్యర్థులపై తిట్ల దండకంతో విరుచుకుపడటంతో గుడివాడ కొడాలి నాని ముందున్నారు. టీడీపీ అధ్యక్షుడు చంద్రబాబు, నారా లోకేష్‌లపై తీవ్ర స్థాయిలో విమర్శలు చేసే నాని ఈ సారి ఎన్నికల్లో పోటీ చేస్తారా లేదా అనే సందేహం వైసీపీ వర్గాల్లో కూడా ఉంది.సర్వేలు, నివేదికలు ఆధారంగా గుడివాడలో కూడా అభ్యర్థి మార్పు ఉంటుందని పార్టీ వర్గాల్లో కొన్నాళ్లుగా ప్రచారం జరుగుతోంది. ఈ క్రమంలో గుడివాడలో కొత్త అభ్యర్థి పేరుతో ఫ్లెక్సీలు ఏర్పాటయ్యాయి. గుడివాడ వైసీపీ అభ్యర్థిగా ఎంపిక కాబోతున్న హనుమంతరావుకు శుభాకాంక్షలంటూ ప్రధాన కూడళ్లలో బ్యానర్లు వెలిశాయి.వైసీపీ జిల్లా ఉపాధ్యక్షుడు మండలి హనుమంతరావుసీఎం నుండి పిలుపు వచ్చిందని ఫోన్లలో వైసీపీ నేతలు మధ్య ప్రచారం జరుగుతోంది. హనుమంతరావుకు శుభాకాంక్షలు తెలుపుతూ సోషల్ మీడియాలో ప్రచారం చేస్తున్నారు. వైఎస్సార్ కుటుంబానికి విధేయుడిగా హనుమంతరావుకు గుర్తింపు లభించిందని ఆయన వర్గం చెబుతోంది.మరోవైపు గుడివాడలో ఏర్పాటైన ఫ్లెక్సీలు కలకలం రేపుతున్నాయి. కొడాలి నాని స్థానంలో హనుమంతరావుకు టికెట్ ఇస్తున్నారంటూ ప్రచారం జరుగుతున్నా నాని వర్గం స్పందించలేదు.దీంతో గుడివాడ వైసీపీలో తీవ్ర ఉత్కంఠ నెలకొంది. వచ్చే ఎన్నికల్లో గుడివాడ వైసీపీ టికెట్ కొడాలి నానికి కాకుండా మండవ హనుమంతరావుకు ఇస్తున్నారనే ప్రచారం అక్కడ జరుగుతోంది.ఇప్పుడు సీఎం జగన్ నిజంగా అభ్యర్థిని మార్చే పరిస్థితి లేదని వైసీపీ వర్గాలనుకుంటున్నాయి. అయితే గుడివాడలో సర్వే రిపోర్టులు చూసి .. కాపు సామాజికవర్గ అభ్యర్థికి టిక్కెట్ ఇస్తే బాగుంటుందన్న ఆలోచన జగన్ చేయవచ్చని చెబుతున్నారు. మరో కీలక నియోజకవర్గానికి కొడాలి నానిని పంపవచ్చని అంచనా వేస్తున్నారు. మొత్తంగా మండలి హనుంతరావు గుడివాడ వైసీపీలో కలకలం రేపుతున్నారు.

# ప్రకాశంలో వైసీపీకి కోల్పోతున్న పట్టు



**ఒంగోలు :** ఉమ్మడి ప్రకాశం జిల్లాపై అధికార వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పట్టు కోల్పోతోందా? సంస్కరణల పేరిట చేపట్టిన మార్పులు ఆ పార్టీకి ఇబ్బందిగా మారుతున్నాయా? నాయకుల మధ్య సఖ్యత, ఐక్యత కూడా లోపిస్తోందా? అంటే ఔననే అంటున్నారు పరిశీలకులు. మరో రెండు మాసాల్లో ఎన్నికలు జరగనున్న తరుణంలో ప్రకాశం జిల్లా వైసీపీలో జరుగుతున్న మార్పులు.. నేతల మధ్య విభేదాలు స్థానికంగా కలకలం రేపుతున్నాయి. పదేపదే ప్రాంతీయ సమన్వయకర్తలు మారుతున్నా సమన్వయం చేయలేకపోతున్నారు. ప్రకాశం జిల్లాలోని కీలకమైన గిద్దలూరు, కనిగిరి, మార్కాపురం, దర్శి, సంతనూతలపాడు, యర్రగొండపాలెం నియోజకవర్గాల్లోని వైఎస్సార్ సీపీ నేతల మధ్య అంతర్గత కుమ్ములాటలు అధికమయ్యాయి. ఈ జిల్లాలో తొలుత మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి, ఆ తర్వాత ప్రస్తుత టీటీడీ బోర్డు చైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి, రాజ్యసభ సభ్యుడు బీదా మస్తాన్‌రావు, అనంతరం రాజ్యసభ సభ్యుడు, పార్టీ ప్రధాన కార్యదర్శి వేణుంబాకం విజయసాయిరెడ్డి ప్రాంతీయ సమన్వయకర్తలుగా పనిచేశారు. అయినా పార్టీని ఏకతాటిపై నడపడంలో విఫలమయ్యారు. ఇక, ఎన్నికలకు ముందు మరో సంచలన మార్పు చోటు చేసుకుంది. చంద్రగిరి ఎమ్మెల్యేగా ఉన్న చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి ని ప్రాంతీయ సమన్వయకర్తగా నియమించారు. దీంతో సమస్యలు తీరకపోగా.. మరింతగా పెరిగాయనే వాదన వినిపిస్తోంది. ఒకప్పుడు చిన్న కార్యక్రమమైనా.. వైఎస్సార్ సీపీలో పెద్ద ఎత్తున ఉత్సాహం ఉండేది. నాయకులు ఎక్కడెక్కడ నుంచో వచ్చి పాల్గొనేవారు. కానీ, తాజాగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ వైద్య విభాగం అధ్యక్షుడు డాక్టర్ బత్తుల అశోక్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో దివంగత మాజీ సీఎం వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి కాంస్య విగ్రహావిష్కరణ కార్యక్రమం జరిగింది. సింగరాయకొండలో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రాంతీయ సమన్వయకర్త హోదాలో ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు. అదేవిధంగా మంత్రి ఆదిమూలపు సురేష్, మాజీ మంత్రి, ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి కూడా పాల్గొన్నారు. అయినా శ్రేణుల నుంచి పెద్దగా స్పందన కనిపించలేదు. భారీగా కార్యకర్తలు హాజరవుతారని ఏర్పాట్లు చేసినా.. ఎక్కడా ఆ మేరకు రాలేదు. ఇక, ఎస్సీ నియోజకవర్గమైన కొండపిలో మొదటి నుంచి వరికూటి అశోక్‌బాబు వర్గం మాదాసి వెంకయ్య వర్గాలకు మధ్య వివాదం ఉంది. దీంతో వీరిద్దరూ కూడా ఈ కార్యక్రమానికి ముఖం చాటేశారు. యర్రగొండపాలెం కొత్త సమన్వయకర్తగా నియమితులైన తాటిపర్తి చంద్రశేఖర్ వర్గానికి కూడా ఆహ్వానం లేదని సమాచారం. దీంతో వారు కూడా దూరంగానే ఉన్నారు. మండల పార్టీ అధ్యక్షుడు సామంతుల రవికుమార్‌రెడ్డి హాజరైనా శిలాఫలకంపై పేరు లేకపోవడంతో కినుక వహించి వేదిక పైకి వెళ్లలేదు.ఇటీవల ఎమ్మెల్యే ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని కొండపి నియోజకవర్గానికి సమన్వయకర్తగా ప్రస్తుత మంత్రి ఆదిమూలపు సురేష్‌ను నియమించారు. అయితే.. ఆయన ఇక్కడకు వచ్చి రెండు నెలలు దాటిపోయింది. అప్పటి నుంచి ఆయన నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటిస్తున్నారు. అయినప్పటికీ వర్గ విభేదాలు చక్కదిద్దడంలో విఫలమవుతున్నారు. రాష్ట్ర సామాజిక న్యాయ సలహాదారు జూపూడి ప్రభాకర్‌రావు మాత్రమే ఆయన వెన్నంటి నడుస్తున్నారు. మిగిలిన వర్గాలు ఇప్పటికీ పూర్తిస్థాయిలో సహకరించడం లేదు. వైఎస్సార్ సీపీ అధిష్టానం వైఖరిపై ఇటీవల కాలంలో విముఖత వ్యక్తం చేస్తున్న మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి లోలోన రగిలిపోతున్నారు. ఒంగోలు ఎంపీ స్థానాన్ని మాగుంట శ్రీనివాసులురెడ్డికే కేటాయించాలంటూ ఆయన పట్టిన పట్టును పార్టీ అధిష్ఠానం పట్టించుకోలేదు. అంతేకాదు.. ఆ వెంటనే ఈ స్థానానికి తిరుపతి జిల్లా చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిని రంగంలోకి దించింది. ఎంపీ మాగుంట కోసం పట్టుబట్టిన బాలినేని.. ఒంగోలు ఇళ్లపట్టాలకు నిధుల కేటాయింపు, సీఎంతో సంప్రదింపుల అనంతరం మెత్తబడ్డారు. నూతన సమన్వయకర్త చెవిరెడ్డితో సర్దుకుపోయారు. ఈ పరిణామాల తర్వాత ఇటు మాగుంట, అటు బాలినేని ఇద్దరూ ఏ వేదిక పైనా ఇంతవరకు తారసపడలేదు. మరోవైపు.. నూతన సమన్వయ కర్తగా బాధ్యతలు చేపట్టి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి అందరినీ కలుపుకొని పోవాలని భావిస్తున్నా.. క్షేత్రస్థాయిలో పరిస్థితులు మాత్రం ఆయనకు కలిసి రావడం లేదేని అంటున్నారు. ఉమ్మడి ప్రకాశం జిల్లాలో గత 2019లో జరిగిన ఎన్నికల్లో ప్రధాన ప్రతిపక్షం తెలుగుదేశం పార్టీ నాలుగు స్థానాల్లో(చీరాల–పర్చూరు–అద్దంకి–కొండపి) విజయం దక్కించుకుంది. వీరిలో ఒకరు పార్టీ ఫిరాయించి వైఎస్సార్ సీపీకి అనుకూలంగా మారారు. వచ్చే ఎన్నికల నాటికి ఆ సీట్లు కూడా తాము దక్కించుకోవాలని వైఎస్సార్ సీపీ భావిస్తున్నా.. ఆ మేరకు క్షేత్రస్థాయిలో అయితే పరిస్థితి కలిసి రావడం లేదని పార్టీ సీనియర్లు నర్మగర్భంగా వ్యాఖ్యానిస్తున్నారు.

## గవర్నర్ ఖాతా హ్యాక్... విచారణ వేగవంతం

**హైదరాబాద్ :** గవర్నర్ తమిళి సై 'ఎక్స్' ఖాతా హ్యాక్ విచారణ ముమ్మరం చేశారు పోలీసులు. ముంబై నుంచే గవర్నర్ తమిళి సై 'ఎక్స్' ఖాతా హ్యాక్ అయినట్లు గుర్తించారు. అక్కడి ఓ బొటెక్ వైఫై నెట్‌వర్క్‌ను దుండగుడు వినియోగించినట్లు అధికారులు కనుగొన్నారు. ఈ హ్యాక్ పై సైబర్ క్రైమ్ పోలీసులు ప్రత్యేకంగా దృష్టి సాంకేతిక ఆధారాల ద్వారా గుర్తించారు. ఆ సంస్థ నిర్వాహకురాలిని ప్రశ్నించినా వివరాలు బయటకు రావడంతో షాక్ తిన్నారు. ప్రత్యామ్నాయ మార్గాల దర్వారా అన్వేషిస్తున్నట్లు సమాచారం. గత కొన్ని రోజులుగా బోటిక్ మూసి వేసినట్లు గమనించారు. అయితే.. గవర్నర్ ఎక్స్ అకౌంట్ ఎందుకు హ్యాక్ చేశారు? పర్యటన వివరాలు తెలుసుకునేందుకు ఇలా చేశారా? లేక ఇంకేమైనా ఇతర కారణాలు ఉన్నాయా? అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నారు. ఈ నెల 14న తెలంగాణ గవర్నర్ తమిళిసై సౌందర రాజన్ చీ ఖాతా హ్యాక్ అయినట్లు పోలీసులు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఈ క్రమంలో మూడు కొత్త ఎఖ చిరునామాలు గుర్తించారు. సంబంధిత సర్వీస్ ప్రొవైడర్లు ఐపీ అడ్రస్‌ల ద్వారా వివరాలను పంపాలని కోరారు. అందిన సమాచారంతో సైబర్ క్రైమ్ పోలీసులు ముంబై నుంచి అకౌంట్ హ్యాక్ అయినట్లు గుర్తించారు. అయితే.. కంపెనీ రూల్స్ అండ్ రెగ్యులేషన్స్ అతిక్రమించారంటూ ఎక్స్ కంపెనీ నుంచి గవర్నర్ తమిళ్ సాయికి మెయిల్ వచ్చినట్లు సమాచారం. దీంతో గవర్నర్ తన ఖాతా తెరవడానికి ప్రయత్నించగా పాస్‌వర్డ్ తప్పు వస్తుందని అధికారులు వెల్లడించారు. తమిళిసైకి సంబంధం లేని పోస్టులు ఇచ్చారు. గవర్నర్ తమిళిసై ఆదేశాల మేరకు రాజ్ భవన్ అధికారులు సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. గవర్నర్ ఖాతాను గుర్తుతెలియని వ్యక్తులు హ్యాక్ చేశారని ఫిర్యాదులో పేర్కొన్నారు. తాజాగా వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత సోషల్ మీడియా ఖాతాలు హ్యాక్ అయిన సంగతి తెలిసిందే.

## హస్తినలో సీఎం బిజీ బీజీ



-మొదటి పేజీ తరువాయి

ఈ సమావేశంలో చర్చించినట్టు తెలిసింది. మొత్తమ్మీద 15 రాష్ట్ర రహదారులను జాతీయ రహదారుల స్థాయికి అప్ గ్రేడ్ చేయాలని కోరారు. అంతేకాదు, శ్రీశైలం ప్రాజెక్టు వద్ద కేంద్రం మంజూరు చేసిన కేబుల్ బ్రిడ్జిని మరో ప్రాంతానికి మార్చే అంశం కూడా నితిన్ గడ్కరీతో సమావేశంలో ప్రస్తావించారు. సెంట్రల్ రోడ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఫండ్ నుంచి తెలంగాణకు నిధుల కేటాయింపు పెంచాలని విజ్ఞప్తి చేశారు. ఇక, నల్గొండ పట్టణానికి బైపాస్ రోడ్ మంజూరు చేయాలని, నల్గొండలో రవాణా శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని కోమటిరెడ్డి కేంద్రమంత్రి గడ్కరీని కోరినట్టు తెలిసింది.

## కాంగ్రెస్ దే హవా

-మొదటి పేజీ తరువాయి

పార్లమెంటు సీట్లను గెలుపొందే అవకాశం ఉందని తెలిపింది. ఎంఐఎం ఒక స్థానంలో గెలుస్తుందని వెల్లడించింది. ఓట్ షేరింగ్ విషయానికి వస్తే కాంగ్రెస్ కు 40 శాతం, బీఆర్ఎస్ కు 31 శాతం, బీజేపీకి 23 శాతం, ఇతరులకు 6 శాతం ఓట్లు వస్తాయని సర్వేలో తేలింది. కాంగ్రెస్ కు మహిళల్లో ఎక్కువ మద్దతు ఉందని తెలిపింది. 42 శాతం మహిళలు, 37 శాతం మంది పురుషులు కాంగ్రెస్ కు అనుకూలంగా ఉన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో 42 శాతం, అర్బన్ సెంటర్లలో 37 శాతం మంది కాంగ్రెస్ కు మద్దతుగా ఉన్నారు. రేవంత్ ప్రభుత్వం బాగుందని 34 శాతం మంది అభిప్రాయపడగా... పర్వాలేదని 33 శాతం మంది చెప్పారు. ఫిబ్రవరి 11 నుంచి 17వ తేదీ వరకు ఈ సర్వేను నిర్వహించినట్టు పీపుల్స్ పల్స్ తెలిపింది. ప్రతి పార్లమెంట్ నియోజకవర్గంలోని 3 అసెంబ్లీ సెగ్మెంట్లలో 4,600 శాంపిల్స్ సేకరించినట్టు వెల్లడించింది.

## పదవులు శాశ్వతం కాదు.. చేసిన సేవే చిరస్థాయిగా నిలుస్తుంది


**హైదరాబాద్ :** ప్రజాప్రతినిధులు నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండాలి. ప్రజల సమస్యలు తెలుసుకొని వాటిని పరిష్కరించాలని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. కాంగ్రెస్ పార్టీపై ప్రజలు ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టాలని సూచించారు. ప్రజల కష్ట, నష్టాల్లో పాలు పంచుకున్నప్పుడే వారు మన వెంట ఉంటారని పేర్కొన్నారు. భేషజాలకు పోకుండా ప్రతి నాయకుడు ప్రజలతో మమేకం కావాలని పిలుపునిచ్చారు. పదవులు శాశ్వతం కాదు, మనం చేసిన సేవే ప్రజల్లో చిరకాలం నిలిచిపోతుందన్నారు.

## బీఆర్ఎస్ తో బీజేపీకి పొత్తు అనే వారిని చెప్పుతో కొట్టండి: బండి సంజయ్

తాండూరులో విజయ సంకల్ప యాత్రను ప్రారంభించిన బండి సంజయ్

కేసీఆర్ అవినీతికి పాల్పడినా ఎందుకు అరెస్ట్ చేయలేదని కాంగ్రెస్ కు ప్రశ్న

కాంగ్రెస్, బీజేపీ మధ్య లోపాయికారీ ఒప్పందం ఉందని ఆరోపణ



లోక్ సభ ఎన్నికల్లో బీజేపీ, బీఆర్ఎస్ రెండూ కలిసి పోటీ చేస్తాయనే ప్రచారం జరుగుతున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ మాట్లాడుతూ... బీఆర్ఎస్ తో బీజేపీకి పొత్తు అనే వారిని చెప్పుతో కొట్టాలని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. కేంద్ర మంత్రి బీఎల్ వర్మతో కలిసి ఈరోజు తాండూరులో విజయ సంకల్ప యాత్రను సంజయ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ అవినీతికి పాల్పడ్డారని తెలిసినా... ఆయనను ఎందుకు అరెస్ట్ చేయడం లేదని రేవంత్ ప్రభుత్వాన్ని సంజయ్ ప్రశ్నించారు. కేసీఆర్ కుటుంబ సభ్యుల ఆస్తులను ఎందుకు జప్తు చేయడం లేదని నిలదీశారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల మధ్య లోపాయికారీ ఒప్పందం ఉందని అన్నారు. ఎన్నికల హామీలను అమలు చేయని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అసెంబ్లీలో బీఆర్ఎస్ ఎందుకు ప్రశ్నించలేదని అడిగారు. ఆర్టికల్ 370ని రద్దు చేసిన ప్రధాని మోదీకి 370 పార్లమెంటు స్థానాలను గిఫ్ట్ గా ఇద్దామని పిలుపునిచ్చారు.

# సంపాదకీయం

## యూరప్‌లో రైతుల నిరసనలు

సామ్రాజ్యవాద యుద్ధాలు, పెట్టుబడిదారీ విధానం వలన ఆయా దేశాల్లో సంక్షోభాలు ఏర్పడతాయన్న దానికి నేటి యూరప్ దేశాల్లో రైతుల ఆందోళనలే నిదర్శనం. రెండు ప్రపంచ యుద్ధాల వలన సామ్రాజ్యవాద దేశాలతో పాటు, ఆ కూటముల్లో ఉన్న దేశాల ప్రజలు తీవ్ర సంక్షోభానికి గురైయ్యారు. నేటి ఉక్రెయిన్- రష్యా యుద్ధం వలన రష్యాతో పాటు యూరోపియన్ యూనియన్ దేశాలు సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నాయి. యూరోపియన్ యూనియన్ దేశాల రైతాంగం ఎదుర్కొంటాయన్న సమస్యల్లో ప్రధానమైనది పంటలకు న్యాయమైన ధరలు, వాటి విక్రయాలు. రష్యా యుద్ధం ఫలితంగా ఉక్రెయిన్ నుంచి ఆహార ధాన్యాల ఎగుమతులు చాలా దేశాలకు ఆగిపోయిన సందర్భంలో అమెరికా సూచనల మేరకు యూరప్ దేశాలు ఉక్రెయిన్ నుంచి పెద్ద ఎత్తున చవకగా ఆహార ధాన్యాల దిగుమతి అవుతున్న నేపథ్యంలో స్థానిక రైతాంగం వ్యవసాయ ఉత్పత్తుల ధరలు పడిపోయి నష్టాలను ఎదుర్కొంటాయన్నారు. అంతేకాకుండా దక్షిణ అమెరికా దేశాల నుంచి చక్కెర, ఆహార ధాన్యాలను, మాంసం దిగుమతులను మరింతగా పెంచుకునేందుకు యూరోపియన్ యూనియన్ తాజాగా ఒప్పందం చేసుకోవడంతో యూరప్ రైతాంగం తీవ్ర ఆందోళన చెందుతున్నారు. ఆహార దిగుమతులతో పాటు యూరోపియన్ యూనియన్ పర్యావరణ నిబంధనలు ఆ దేశాల రైతాంగంలో తీవ్ర వ్యతిరేకత చోటుచేసుకున్నది. పర్యావరణ పరిరక్షణకు ప్రతి రైతు 4% సాగు భూమిని నిరంతర కాలం ఖాళీగా వదిలివేయాలన్న నిబంధన యూరప్ దేశాలన్నీ అమలు చేస్తున్నాయి. ఇంతేకాకుండా ప్రతి సంవత్సరం పంట మార్పిడి తప్పనిసరి చేశాయి. రసాయనిక ఎరువుల వాడకం లేనిదే దిగుబడులు రాని పరిస్థితుల్లో వాటి వాడకం 20% తగ్గించాలని రైతాంగంపై వత్తిడి తీవ్రతరం చేశాయి. సాగు అవసరాలకు వినియోగిస్తున్న పెట్రోల్, డీజిల్‌పై ఇస్తున్న సబ్సిడీ ఎత్తివేయాలని యూరోపియన్ యూనియన్ నిర్ణయం తీసుకుంది. ఫలితంగా రైతాంగం సాగు వ్యయం విపరీతంగా పెరుగుతుందని తీవ్ర ఆందోళన చెందుతున్నారు. యూరప్ అతి పెద్ద వ్యవసాయ ఉత్పత్తిదారులైన జర్మనీ, ఫ్రాన్స్ రైతాంగం ఆ దేశాల పాలకుల విధానాలను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. పోర్చుగల్ నుంచి చవకగా వచ్చి పడుతున్న వ్యవసాయ ఉత్పత్తులు తమను పుట్టి ముంచుతాయని స్పెయిన్ రైతాంగం భయపడుతున్నది. గత కొద్ది సంవత్సరాలగా యూరోపియన్ యూనియన్ దేశాల్లో వాతావరణ పరిస్థితులు సేద్యానికి అనుకూలంగా లేవు. నదుల్లో నీటిమట్టం తగ్గి సేద్యానికి నీటి లభ్యత తగ్గింది. ఫలితంగా రైతాంగ తీవ్ర ఒడిదుడుకులకు లోనవుతున్నారు. నెదర్లాండ్‌లో వాల్ నది నీటి మట్టం గణనీయంగా పడిపోయింది. ఉత్తరాన ప్రవహించే మరో నది ఇసెల్ చిన్నపాయగా మారింది. నదుల్లో నీరు విషపూరిత ప్రమాద స్థాయికి చేరింది. నదుల్లో ఈతలు కొట్టరాదని, పెంపుడు కుక్కలను నీటిలో విడిచి పెట్టరాదని అధికారులు హెచ్చరిక జారీ చేశారు. స్పెయిన్‌లోని దక్షిణ ప్రాంతం ఎండలతో భగభగలాడుతున్నది. అక్కడి అండలూసియా ప్రాంతం, ఐరోపాలోని ప్రధాన వ్యవసాయ ప్రాంతాల్లో ఒకటి. ఎండల వాతావరణంతో అక్కడి పంటలకు నీరు అందటం లేదు. నీరు లభించక పంటలు నష్టపోతామని రైతులు ఆందోళన చెందుతున్నారు. స్పెయిన్ ప్రధాన నదుల్లో ఒకటైన గ్వాదల్ క్విలిర్ నదిలో సాధారణ నీటి మట్టంలో నాలుగో వంతు నీరు మాత్రమే ఉంది. స్పెయిన్‌లో వ్యవసాయం విస్తృతంగా ఉండడంతో నీటి అవసరం ఎక్కువగా వుంది. నదుల్లో నీటి మట్టం పడిపోవడంతో వ్యవసాయదారుల్లో ఆందోళన ప్రారంభమైంది. ఇటలీలోనూ నీటి లభ్యత తగ్గింది. ఇతర దేశాల నుంచి ఆహార ధాన్యాల దిగుమతి వలన యూరప్ దేశాలు సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నాయి. వ్యవసాయ ఉత్పత్తుల ధరలు వేగంగా క్షీణిస్తూ ఉండడంతో రైతులు అప్పుల్లో కూరుకు పోతున్నారు.ఫ్రాన్స్‌లో 10 నుంచి 15% పొలాలపై ఒక బిలియన్ యూరోలకు మించి రుణాలు ఉండడంతో రైతులు దివాలా స్థితిలో ఉన్నారని ఆ దేశ వ్యవసాయ శాఖ మంత్రే అంచనా వేశారు. పాల ధరల పతనంపై 28 దేశాల వ్యవసాయ మంత్రుల సమావేశం ప్రధానంగా చర్చించింది. ఇతర దేశాల మార్కెట్లలో అవకాశం కల్పించేందుకు రాజకీయ నాయకులు చర్యలు తీసుకోవాలని ఐరిష్ రైతాంగ సమాఖ్య సూచించింది. యూరోపియన్ యూనియన్ దేశాల రైతు వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈ క్రింది డిమాండ్లకై ఆ దేశాల రైతాంగం ఆందోళన బాట పట్టారు. ఆహారోత్పత్తుల దిగుమతులను ఇయు అరికట్టాలి. ఉక్రెయిన్ ఆహారోత్పత్తులను ఆసియా దేశాలకు మళ్ళించేలా చేయాలి. ఉక్రెయిన్ నుంచి పౌల్ట్రీ, గుడ్లు, చక్కెర దిగుమతులు నిలిపివేయాలి. సాగుపై ప్రభుత్వపరంగా పన్నుల భారాన్ని తగ్గించాలి. 4% భూమిని ఖాళీగా వదలాలన్న నిబంధన ఎత్తివేయాలి. పర్యావరణ నిబందనలు సడలించాలి. పెట్రోల్, డీజిల్‌పై సాగు సబ్సిడీలను కొనసాగించాలని, పంటల బీమా పథకం ప్రీమియం పెంచరాదని, నష్టపోయిన రైతులకు పరిహారం చెల్లించాలని డిమాండ్ చేస్తూ జర్మనీ, ఫ్రాన్స్, ఇటలీ, బెల్జియం, పోలెండ్, స్పెయిన్, రుమేనియా, హంగరీ, గ్రీస్, పోర్చుగల్, స్లోవేకియా, లిథువేనియా, బల్గేరియా దేశాల్లో రైతులు ఆందోళన చేపట్టారు. జర్మనీలో అధిక ఇంధన ధరలకు వ్యతిరేకంగా వారం రోజుల నిరసన కార్యక్రమంలో తమ ట్రాక్టర్లతో 10 వేల మంది రైతులు సెంట్రల్ బెర్లిన్ వీధుల్లోకి వచ్చి ఆర్థిక మంత్రి క్రిష్టియన్ విండన్‌కి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. బ్రెస్సెల్స్ (బెల్జియం) ఫిబ్రవరి 2న ఉక్రెయిన్‌కి తాజాగా నిధులు మంజూరు చేస్తూ ఇయు నాయకులు సమావేశం నిర్వహించగా బ్రస్సెల్స్‌లోని పార్లమెంట్ ఆవరణ వెలుపల వందలాది మంది రైతులు నిరసన తెలియచేశారు. నిరసనకారులు సమావేశానికి ముందు తెల్లవారుజామున తమ ట్రాక్టర్లతో కొమ్ములు మోగించారు. గుడ్లు విసిరారు, మంటలు ఆర్పారు, తర్వాత బ్రస్సెల్స్ వెళ్ళారు.రాజధాని బెల్జియంలో ప్రణాళిక బద్ధమైన ప్రదర్శనలో వెయ్యి ట్రాక్టర్లతో రైతులు పాల్గొన్నారు. గ్రీస్‌లో రెండవ అతిపెద్ద నగరమైన థెస్సులోనికి రైతులు ట్రాక్టర్లతో కవాతు తొక్కారు. ఫ్రాన్స్‌లో నిరసన తెలుపుతున్న రైతులు పారిస్ వెలుపల, లియోన్, టౌలేస్ నగరాల్లో రోడ్లను బ్లాక్ చేశారు. యూరోపియన్ ప్రభుత్వాలు తమ కోర్కెలు నెరవేర్చక పోతే ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరిక చేశారు. రైతుల ఆందోళన ఫలితంగా యూరప్ దేశాల్లో తీవ్రంగా ట్రాఫిక్ సమస్యలు ఏర్పడ్డాయి. పోలీసుల, రైతుల మధ్య తీవ్ర తోపులాట, వాదోపవాదాలు జరిగాయి. అనేక మంది రైతులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. యూరప్ దేశాల పాలకులకు వ్యతిరేకంగా రైతాంగం ఆందోళనకు మద్దతుగా 73% ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేశారు. ఇది ఫ్రాన్స్ అధ్యక్షుడు మెక్రాన్ కూ ఇతర దేశాల పాలకులకు తీవ్ర ఆందోళన కలిగించింది. దీన్ని గమనించిన ఇయు అధ్యక్షులు ఉర్సులా వాన్ డెర్ లెయన్ సభ్య దేశాల్లో వ్యవసాయ సమాజంలో పెరుగుతున్న నిరుత్సాహాన్ని, వ్యతిరేకతను గ్రహించి రైతుల ఆందోళనను చల్లార్చేందుకు బ్రస్సెల్స్‌లోని యూరోపియన్ పార్లమెంట్‌లో చర్చను ప్రారంభించాడు. యూరప్ దేశాల వ్యవసాయ సంక్షోభ నివారణ కోసమంటూ 500 మిలియన్ల యూరోలను విడుదల చేసింది. యుద్ధాలకు, ఆర్థిక, రాజకీయ, వ్యవసాయ సంక్షోభాలకు సామ్రాజ్యవాద పెట్టుబడిదారీ విధానమే కారణం. రెండు ప్రపంచ యుద్ధాలు దీన్నే రుజువు చేసింది. పెట్టుబడిదారీ వ్యవసాయం కూడా సంక్షోభానికి మినహాయింపు కాదని, అమెరికా ప్రపంచ ఆధిపత్య వ్యూహాత్మక విధానం వలన పెట్టుబడిదారీ దేశాలు కూడా సంక్షోభానికి గురవుతున్నాయని, నేటి యూరోపియన్ యూనియన్ దేశాల్లో రైతులు ఎదుర్కొంటున్న సంక్షోభం అందులో భాగమని ఆ దేశాల రైతాంగం గ్రహించి అమెరికా సామ్రాజ్యవాదాన్ని, యుద్ధాలకు వ్యతిరేకంగా ఇతర దేశాల ప్రజలతో కలసి ఐక్యంగా ఉద్యమించాలి.

# భారత పరిశోధనశాలల పితామహుడు



శాంతి స్వరూప్ భట్నాగర్ (ఫిబ్రవరి 21, 1894 – జనవరి 1, 1955) గురించి తెలియని వారుండరు. భారతదేశం గర్వించదగ్గ శాస్త్రజ్ఞుడు భట్నాగర్. భట్నాగర్ ను భారత పరిశోధన శాలల పితామహుడిగా అభివర్ణిస్తారు. కౌన్సిల్ ఆఫ్ సైంటిఫిక్ అండ్ ఇండస్ట్రియల్ రీసెర్చ్ ప్రథమ డైరెక్టర్. యూనివర్శిటీ గ్రాంట్స్ కమిషన్ తొలి మొదటి ఛైర్మన్. దేశంలో మొత్తం 12 పరిశోధన శాలలను ఆయన స్థాపించాడు. ఆయన జ్ఞాపకార్థం భారత ప్రభుత్వం శాంతి స్వరూప్ భట్నాగర్ పురస్కారం స్థాపించింది. శాంతి స్వ రూప్ భట్నాగర్ బ్రిటిష్ ఇండియా లోని పంజాబ్ ప్రాంతంలోని, ఇప్పటి పాకిస్తాన్లో ఉన్న షాపుర్లో, హిందూ కాయస్థ కుటుంబంలో 1894 ఫిబ్రవ రి 21న భట్నాగర్ జన్మించాడు. చిన్ననాటి నుండి సాహిత్యమన్నా, విజ్ఞాన శాస్త్రమన్నా విపరీతమైన ఆసక్తిని పెంచు కున్నాడు. కవిత్వం లో మంచి ప్రవేశ ముండేది. బాల్యం నుండే బొమ్మలు, యంత్ర పరికరా లు చేయటంలో ఆసక్తి కనబరిచే వాడు. తన ప్రాథమిక విద్యను దయానంద్ ఆంగ్లో-వేద ఉన్నత పాఠశాల, సికింద్రాబాద్ (బులంద్ షహర్ ) నుండి పూర్తి చేశాడు. 1911లో లాహోర్ లోని కొత్తగా స్థాపించ బడిన దయాల్ సింగ్ కాలేజీలో చేరాడు. భట్నాగర్ 1913లో పంజాబ్ విశ్వ విద్యాలయం ఇంటర్మీడియట్ పరీక్షలో ఉత్తీర్ణుడ య్యాడు. ఫోర్మాన్ క్రిస్టియన్ కళాశాలలో చేరాడు.

1916లో భౌతిక శాస్త్రంలో గ్రాడ్యుయేషన్, పోస్ట్ గ్రాడ్యుయేషన్ చేశాడు. విదే శాల్లో చదువుకోవడానికి దయాళ్ సింగ్ కాలేజ్ ట్రస్ట్ ద్వారా స్కాలర్ షిప్ పొంది, యూనివర్సిటీ కాలేజ్ లండన్‌లో 1921 లో సైన్స్‌లో డాక్టరే ట్ పొందాడు. భారతదేశానికి తిరిగి వచ్చి, కొత్తగా స్థాపించ బడిన బనా రస్ హిందూ విశ్వవిద్యాలయం లో రసాయన శాస్త్ర ప్రొఫెసర్‌గా చేరా డు. తర్వాత విశ్వ విద్యాలయం లోని ఫిజికల్ కెమిస్ట్రీ ప్రొఫెసర్, యూనివర్సిటీ కెమికల్ లాబొరే టరీస్ డైరెక్టర్‌గా లాహోర్‌కు మారాడు. మాగ్నెటోకెమిస్ట్రీ, ఫిజిక ల్ కెమిస్ట్రీ ఆఫ్ ఎమల్షన్ రంగాలలో పరిశోధనతో పాటు, అప్లైడ్ కెమిస్ట్రీ లో కూడా గణనీయమైన కృషి చేసాడు. రావల్పిండి ప్రాంతంలో ఒక బ్రిటిష్ కంపెనీ చమురు అన్వేషణా కార్యక్రమం చేపట్టిన రోజుల్లో ఒక సమస్య ఎదురైంది. చమురు ఉన్న ప్రాంతం బురదమయంగా ఉండేది. పైగా డ్రిల్ చేసిన బురద ఉప్పు నీటితో కలిసి గట్టిగా రాయిలాగా మారి, డ్రిల్లింగ్ కు అంతరాయం కలిగించేది. ఒక దశలో పనిపూర్తిగా ఆగిపోయేది. అపుడు కంపెనీవారు భట్నాగర్ ను సలహా కోరారు. భట్నాగర్ ఈ సమస్యను కూలం కషంగా పరిశీలించి అతిసులభ మైన, చవకైన పరిష్కారాన్ని సూచించాడు. డ్రిల్ చేసిన బురదకు జిగురు కలపమని సలహా ఇచ్చా డు. జిగురు కలిపిన బురదకు స్నిగ్ధత తక్కువై గట్టిపడకుండా ఉండటంతో బ్రిటీష్ కంపెనీ కొన్ని లక్షల రూపాయల నష్టం నుండి బయట పడింది.

వెంటనే కంపెనీ వారు ఆయనకు లక్షాయాభై వేల రూపాయలు బహుకరించారు. ఆ సొమ్మును లాహొరు యూనివర్శిటీకి చమురు పరిశోధనల కోసం విరాళంగా ఇచ్చాడు. భట్నాగర్ చమురు పరిశోధనా భివృద్ధికి ఎంతో కృషి చేశాడు. మైనాన్ని వాసన లేకుండా ఎలా రూపొందించాలో ఆయన తెలియ చేశాడు. కిరోసిన్ ను శుద్ధి చేయ డం, వెలుగును ఎక్కువ చేయటం, ఆదా చేయడం గురించి భట్నాగర్ విలువైన సమాచారాన్ని అందించా డు. పెట్రోలియం నుండి విడుదల య్యే వ్యర్థ పదార్థాలను చమురు పరిశ్రమలో ఎలా ఉపయోగించాలో పరిశోధించాడు. ఆయన %జూ×=% కు డైరెక్టరయ్యాడు. వ్యర్థ పదార్థాల నుండి ప్లాస్టిక్స్ చేయడం, రబ్బరు వస్తువులను రూపొందించడం వంటి పరిశోధనలను ముమ్మరం చేశాడు. కౌన్సిల్ ఆఫ్ సైంటిఫిక్ అండ్ ఇండస్ట్రియల్ రీసెర్చ్ స్వయం ప్రతిపత్తి సంస్థగా, 28 సెప్టెంబర్ 1942న అమలులోకి వచ్చింది. 1943లో ఆయనను ఫెలో ఆఫ్ రాయల్ సొసైటీగా ఎన్ను కున్నారు. శాంతి స్వరూప్ భట్నాగర్... హెూమీ జహంగీర్ భాభా, ప్రశాంత చంద్ర మహలనోబిస్, విక్రమ్ సారాభాయ్ తదితరులతో పాటు భారతదేశ స్వాతంత్ర్యానంతర శాస్త్ర సాంకేతి క మౌలిక సదుపాయాలు, విధానా ల నిర్మాణంలో గణనీయమైన పాత్ర పోషించాడు. విద్యా మంత్రిత్వ శాఖ కార్యదర్శిగా మరియు ప్రభుత్వ విద్యా సలహాదారుగా కూడా పని చేశాడు. నేషనల్ రీసెర్చ్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా స్థాపనలో అతను కీలక పాత్ర పోషించి, దేశంలో ఇండస్ట్రి యల్ రీసెర్చ్ అసోసియేషన్ ఉద్యమానికి నాంది పలికాడు. భట్నాగర్ భారత దేశములో వివిధ ప్రాంతాలలో...సెంట్రల్ ఫుడ్ ప్రాసెసింగ్ టెక్నలాజికల్ ఇన్‌స్టిట్యూట్ మైసూర్ , నేషనల్ కెమికల్ లాబొరేటరీ పూణే , నేషనల్ ఫిజికల్ లాబొరేటరీ న్యూఢిల్లీ , నేషనల్ మెటలర్జికల్ లాబొరేటరీ జంషెడ్‌పూర్ , సెంట్రల్ ఫ్యూయల్ ఇన్‌స్టిట్యూట్ ధన్‌బాద్ వంటి మొత్తం 12 జాతీయ ప్రయోగ శాలలను స్థాపించాడు. నెహ్రూ హయాంలో ప్రభుత్వం నుండి నిధులను సమకూర్చి చమురు పరిశోధనా వనరులను అభివృద్ధి చేశాడు. దేశంలో చమురు వనరు లు, చమురు నిక్షేప స్థావరాలు, అణుఖనిజ పరిశ్రమలు అభివృద్ధి చెందాయంటే అది భట్నాగర్ కృషే ప్రధాన కారణం. భట్నాగర్ 1955 జనవరి 1వ తేదీన మరణించాడు. శాస్త్ర, సాంకేతిక రంగాల్లో శాస్త్ర వేత్తలు కనబరిచిన ప్రతిభకు నిదర్శనంగా, ఆయా రంగాలకు వారు అందించిన సేవలకు గుర్తింపు గా ప్రతి ఏటా ఇచ్చే శాంతి స్వరూప్ భట్నాగర్ అవార్డులు భారత శాస్త్ర రంగంలో అత్యున్నతమైనదిగా పరిగణిస్తారు. ఈ పురస్కారం మొదటి సారి 1958 లో యివ్వబడి నది. 45 సంవత్సరాల వయసు వరకు, శాస్త్ర మరియు సాంకేతిక రంగాలలో పరిశోధన చేస్తూ ఉంటే ఈ పురస్కారానికి అర్హత పొందు తాడు. ఈ పురస్కారం ఒక పతకం, నగదు బహుమతి 5 లక్షలు అందజేయ బడుతుంది. అదనంగా ఆ పురస్కార గ్రహీత 65 వ సంవత్సరం వరకు ప్రతీ నెలా రూ. 15,000 అందజేయ బడుతుంది.

# తెలుగుకు పునర్వైభవం తేవాలి




జంతువుల నుండి మానవుని వేరు చేసేది భాష ఒక్కటే. భాష లేకపోతే మన భావాలను ఇతరులతో వ్యక్తీకరించడం సాధ్యం కాదు. సమాజం ద్వారా వ్యక్తి లోనికి ప్రవేశించి వ్యక్తిని సామాజికుడిని చేసేది మాతృభాష. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న విజ్ఞానాన్ని తెలుసుకోవడం, తెలుసుకున్న జ్ఞానాన్ని అనుభవాన్ని సంస్కృతిని, సంప్రదాయాన్ని తర్వాతి తరాలకు అందించడానికి ఉపకరించే సాధనం మాతృభాష. గతానికి వర్తమానానికి భవిష్యత్తుకు వారధి కూడా మాతృభాషే. భాష అనేది చరిత్ర గమనానికి, సామాజిక పరిణామానికి మూలాధారం. మాతృభాష అనగా శిశువుకు తల్లి ఉగ్గుపాలతో నేర్పినటువంటి భాష. ఈ మాతృభాష ప్రతి శిశువుకు సహజంగా ఎలాంటి ప్రయత్నం అవసరం లేకుండానే వస్తుంది. మాతృభాష ద్వారా నేర్చుకున్న విద్య సులభంగా అవగత మవుతోంది. అంతేకాక విద్యార్థిలో ఉన్న సృజనాత్మక శక్తులను వెలికి తీస్తుంది. తద్వారా ఇతర భాషలు నేర్చుకోవడానికి మాతృ భాష ఎంతో సహాయకారిగా ఉంటుంది.. ఇదంతా గత కాలం గురించి పూర్తిగా తెలిసిన తెలుగు వారికి, తెలియనిది ఏమీ కాదు. ఆంగ్ల మాధ్యమంలో చదివితే పిల్లలు గొప్పవారు కాగలరని, తెలుగు మాట్లాడితే చులకన అనే భావన వల్ల, ఆంగ్ల భాషకు ప్రాధాన్యత పెరిగి, తెలుగు భాష నిరంతర నిర్లక్ష్యానికి గురి అవుతున్నది. వెనుజులకు చెందిన వర్తకుడు నికొలో డా కాంటి భారతదేశం గుండా ప్రయాణిస్తూ, తెలుగు భాషలోని పదాలు ఇటాలియన్ భాష వలె అజంతాలు (అచ్చు చివరన కలిగి) గా ఉండటం గమనించి తెలుగును 'ఇటాలియన్ ఆఫ్ ది ఈస్ట్ గా 1402 లోనే ప్రశంసించారు. పరభాష ద్వారా ప్రాథమిక తరగతుల విద్యార్థులకు పాఠాలు చెప్పే విధానం పూర్తిగా అశాస్త్రీయమని, కాలహరణ హేతువని, బావి పౌరులను బానిసలుగా చేస్తుందని విద్యా వేత్తలు అభిప్రాయ పడుతున్నారు.

పిల్లల సొంత ఆలోచనలను పెంపొందించడానికి, వారి సాంస్కృతిక బానిసత్వానికి మార్గం ఏర్పడుతుందని, విజ్ఞానానికి - విద్యార్థులకు మధ్య ఒక అడ్డుగోడలా సృష్టిస్తుందని, తమ చుట్టూ ఉన్న జీవిత విలువలను తెలియని విద్యార్థులను, విషయ పరిజ్ఞానం లోతుగా తెలీని, ఉపాధ్యాయులు చెప్పింది చెప్పినట్లు, నోట్సు కాపీ చేస్తూ, కంఠస్తం చేసే యంత్రాలుగా మారుస్తుందని విద్యాధికుల, మానసిక శాస్త్ర వేత్తల భావన. తనకు అర్థం కాని, సాధికారికత ఏమాత్రం చేకూర్చని భాషకు సంబంధించిన విషయాలను, బట్టి పట్టి తమ తల్లిదండ్రులను మురిపింప చేస్తూ, తమను తాము, తమ పోషకులను, మోసం చేసుకోవడం అవుతుందని విజ్ఞులు, ప్రాజ్ఞులు ఎంత మొత్తుకున్నా, అర్థం చేసుకునే వారు భూతద్దానికీ అగుపించడం లేదంటే అతిశయోక్తి లేదు...మొగల్ చక్రవర్తి ఔరంగజేబు అరబ్బీ భాషలో తనకు పాఠాలు బోధించి, తన బాల్యం అంతా వృధా పరిచారని, తన గురువుకు రాజ్య బహిష్కరణ లాంటి తీవ్ర శిక్ష విధించిన విషయం చరిత్ర చెప్తుంది. ఔరంగజేబు తన గురువుకు రాసిన నాటి చారిత్రాత్మక ఉత్తరాన్ని 1910లో కొమర్రాజు లక్ష్మణరావు తెలుగులోకి అనుమతించడమే కాక, తన కాలం నాటి ఆంగ్ల మాధ్యమం చదువుల వల్ల భవిష్యత్ తరాలు ఔరంగజేబు లాగా మనలను తప్పు పడతాయని హెచ్చరించారు ... ప్రఖ్యాత ఆంగ్ల కవి విలియం షేక్స్పియర్ ఏమి చదవుకుని, ఆంగ్ల సాహిత్య శిఖరంలా ఎదిగారనేది అర్థం చేసుకోవాలి. ప్రపంచ వ్యాప్తంగా తెలుగు 9.3 కోట్ల మందికి మాతృభాషగా ఉంది. భారతావనిలో హిందీ 366 మిలియన్ల, బెంగాలీ 83 మిలియన్ల, తెలుగు 74 మిలియన్ల, తర్వాత మరాఠీ 72, తమిళం 61, కన్నడం 55, ఉర్దూ 52, గుజరాతీ 46, మలయాళం 33, ఒరియా 33 మిలియన్ల మంది మాట్లాడుతూ 10 స్థానాలలో ఉన్నారు. తెలుగు భాషను 2008 అక్టోబరు 31న భారత ప్రభుత్వం ప్రాచీన భాషగా గుర్తించింది. వాస్తవానికి తెలుగు మాధ్యమాన్ని పూర్తిగా నిర్వీర్యం చేస్తున్నది తెలుగు జాతి. ప్రపంచంలో "మా తల్లి భాష మాకొద్దు, ఇతర భాషల ముద్దు" అని చెప్పగలిగే జాతి ఏదైనా ఉంది అంటే నిస్సిగ్గుగా అది తెలుగు జాతి మాత్రమే. "తెలుగుకు" పట్టిన ఈ "తెగులు" ఈనాటిది కాదు. కాలక్రమేణా, అవిభక్త ఆంధ్ర దేశం పూర్తిగా మారిపోయి ప్రస్తుతం ఆంగ్ల దేశంగా రూపుదిద్దు కుంటోంది. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రములో, కేజీ నుండి పూర్తిగా ఆంగ్ల మాధ్యమం పెడదామన్న సీఎం జగన్ ప్రభుత్వ నిర్ణయాన్ని, హై కోర్టు నిర్ద్వందంగా త్రోసి పుచ్చింది. తెలుగు భాషాభిమానులు ప్రపంచ వ్యాప్తంగా ఈ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ నిరసనలు వ్యక్తం చేశారు. ఇదైనా పాలకులకు గుణపాఠం కావాలి. ప్రైవేటు పాఠశాలలో తెలుగు మాధ్యమంలో, ప్రాథమిక విద్య దాదాపు కనుమరుగయింది. తెలుగు భాషకు.. తెలుగు తనానికి చోటు లేకుండా పోతున్నది. ఈ తరం విద్యార్థులకు తెలుగు ప్రాచీన వైభవం, సంస్కృతి సంప్రదాయాల పట్ల కనీస అవగాహన లేకుండా పోతున్నది. దేశ భాషలందు " తెలుగు లెస్స" అన్న నానుడి దేశ భాష లందు "తెలుగు లెస్" అనే దురవస్థకు రాబోతోంది.

తెలుగు రాష్ట్రాలలో తెలుగును నిర్లక్ష్యం చేస్తుంటే.... దేశ ప్రధాని నరేంద్ర మోడీ, గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉంటూ, అహమ్మదాబాద్, సూరత్ లాంటి పట్టణాలలో, తెలుగు వారికోసం తెలుగు మాధ్యమ బడులు నడిపారు. ఇప్పటికీ అవి నడుస్తూనే ఉన్నాయి. అంతే కాదు, 2017లో కేంద్ర ప్రభుత్వ బళ్ళలో కూడా తెలుగు తప్పని సరి అని ప్రధాని అన్నారు కూడా. భారత మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు, "మాతృ భాష కళ్ళ వంటిది, పరాయి భాష కళ్ళద్దాల వంటిది, కళ్లు లేకుండా, అద్దాలు పెట్టుకోవడం వల్ల ఉపయోగం శూన్యం". అన్న మాటలను మననం చేసుకోవాలి. మారిషస్ లో తెలుగు పాఠశాలలు, కళాశాలలు, విశ్వవిద్యాలయ స్థాయి కోర్సుల నిర్వహణబీ ఆస్ట్రేలియా ప్రభుత్వం అక్కడి పాఠశాలల్లో తెలుగును ఐచ్ఛిక అంశంగా చేరుస్తూ, ప్రాథమిక, మాధ్యమిక పాఠశాలల్లో పన్నెండో తరగతి వరకు తెలుగు భాషను నేర్చుకునే అవకాశం కలుగుతున్నది. అమెరికాలో తెలుగు వారి కోసం బ్యాలెట్లపై ఇటీవలే తెలుగులో ముద్రించడం వంటి అంశాలను గమనించాలి. పరదేశీయుడైనా, ఆంగ్ల భాష మాతృభాష అయినా, ఈస్ట్ ఇండియా కంపెనీ ఉద్యోగిగా భారత దేశానికి వచ్చి, విధి నిర్వహణ కోసం తెలుగు భాష నేర్చుకుని, నాటికి కరడుగట్టి, మినుకు మినుకు మంటూ, ఆరి పోవడానికి సిద్ధంగా ఉన్న తెలుగు భాష ఉద్ధరణకు బ్రౌన్ తీసుకున్న చొరవను, సహస్రాధిక వేమన పద్యాలను వెలికితీసి ప్రచురించడం, పాఠశాలలు స్థాపించి, ఉచిత విద్య నేర్చుకునే అవకాశం కల్పించడం, ప్రాచీన గ్రంథాలను అర్థం చేసుకోవడానికి ఏకంగా నిఘంటువుని అందించడం ద్వారా తెలుగు భాషా, సాహిత్య వికాసానికి సి. పి. బ్రౌన్ అందించిన సేవలను ఒకసారి గుర్తు చేసుకోవాలి. గొప్పలను ప్రదర్శించడం కాదు... గొప్పలను నిలబెట్టు కోవడమే గొప్ప.

http://vaasthavanestham.com
వాస్తవ నేస్తం
తెలుగు దిన పత్రిక
ప్రతి సిరా చుక్కలో - వాస్తవం పక్కా..



# స్థానిక వార్తలు

## ప్రత్యేక పూజలో పాల్గొన్న జీవిఆర్



**వాస్తవ నేస్తం,కూకట్పల్లి:** శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని కూకట్పల్లి డివిజన్ పాపిరెడ్డి నగర్ లోని వీరాంజనేయ శివాలయం 17వ వార్షికోత్సవం సందర్భంగా కాంగ్రెస్ సీనియర్ నాయకులు గొట్టుముక్కల వెంకటేశ్వర రావు హాజరై ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని వేడుకు న్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ కేసిరెడ్డి హన్మంతు రెడ్డి, పాపిరెడ్డి నగర్ కాలనీ అధ్యకులు ఉట్ల చంద్రారెడ్డి, ఆలయ అధ్యక్షులు పేర్ని ధర్మారావు, గడ్డం రాజిరెడ్డి, కాంగ్రెస్ నాయకులు గుజ్జుల శ్రీనివాస్ రెడ్డి, కర్ల తిరుపతి రెడ్డి, వనం ఆంజనేయులు, వీరేశం, శ్యామ్ సుందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ నిధులతో సీసీ రోడ్ పనులు

**వాస్తవ నేస్తం,ప్రతినిధి:** జిల్లాలోని మారుమూల గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా తన ఎంపీ నిధులను పెద్ద ఎత్తున ఖర్చు చేసినట్లు బీఆర్ఎస్ లోక్ సభ పక్ష నేత,ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మండల పరిధిలోని పెద్దబీరవల్లి గ్రామానికి రూ.5 లక్షల నిధులు మంజూరు చేసినట్లు బీఆర్ఎస్ తెలిపారు. మారుమూల గ్రామాల అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని మండల కార్యవర్గ సభ్యులు ఉసికల సురేష్ పలు మార్లు నామాను కలిసి తమ గ్రామానికి చెందిన ఆర్సిఎం చర్చ్ నుంచి సీసీ రోడ్లు కావాలని వినతి పత్రం అందజేశారు. వచ్చిన విజ్ఞప్తులను పరిగణలోకి తీసుకుని,ఈ నిధులను కేటాయించినట్లు సురేష్ చెప్పారు. అతి త్వరలోనే ఈ పనులన్నింటికి శంకుస్థాపనలు చేసి, పనులు ప్రారంభించడం జరుగుతుందన్నారు. గ్రామానికీ ఎంపీ నామ నాగేశ్వరరావు సీసీ రోడ్లు మంజూరు చేయడం పట్ల గ్రామ బీఆర్ఎస్ శాఖ అధ్యక్షులు యనమద్ది శ్రీనివాసరావు, కార్యదర్శి రెడ్డిబోయిన ఉద్దండ్, ఎస్సీ సెల్ నాయకులు దేగల బాబు కృతజ్ఞతలు తెలిపారు.

## హనుమాన్ చాలీసా పారాయణం



**వాస్తవ నేస్తం,అనంతగిరి:** మండల కేంద్రంలోని ప్రసన్న ఆంజనేయ స్వామి ఆలయంలో మంగళవారం 108 పర్యాయాలు హనుమాన్ చాలీసా పారాయణం నిర్వహించారు. వనం సూర్యం ఆధ్వర్యంలో లో శ్రీ అవధూతేంద్ర భక్త మండలి గాత్ర సహకారంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ కొండపల్లి వాసు, మాజీ సర్పంచ్ వేనేపల్లి వెంకటేశ్వర్ రావు, దేగ కొండయ్య, పందిరి వీరయ్య, ఈదుల యాదగిరి, సంగబోయిన ఉపేందర్, గాదం లింగయ్య, భక్తులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ నిధులతో అభివృద్ధి పనులు ప్రారంభం



**వాస్తవ నేస్తం,అనంతగిరి:** ఉపాధి హామీ నిధులతో అభివృద్ధి పనులను ఎంపీపీ చందూరు వెంకటేశ్వరరావు మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రూ.20 లక్షలతో ప్రభుత్వ వైద్యశాల యొక్క ప్రహరీ గోడ పునఃనిర్మాణ పనులకు, రూ.10 లక్షలతో డ్రైనేజీ కాలువ నిర్మాణానికి శంకుస్థాపన చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు ముస్కు శ్రీనివాసరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ బాణోత్ బాబు నాయక్, గునుగుల గోపాల్ రెడ్డి, దేగ కొండయ్య, కొండపల్లి వాసు, ఈదుల కృష్ణయ్య, అంతయ్య, తదితరులు పాల్గొన్నారు.

## గొల్లగూడ శారద కు సావిత్రిబాయి పూలే పురస్కారం




**వాస్తవ నేస్తం,పటాన్చెరు:** వల్లూరి ఫౌండేషన్ జాతీయ చైర్మన్ శ్రీనివాసరాజు ఆధ్వర్యంలో మహనీయుల స్ఫూర్తిగా జాతీయ అవార్డు పురస్కార కార్యక్రమంలో ప్రముఖులు మాజీ కేంద్రమంత్రి వేణుగోపాల్ చారి, అడిషనల్ ఎస్.పి తేజవత్ రామదాసు, సినీ నటులు పృధ్వీరాజ్, సంఖ్య శాస్త్ర నిపుణులు దైవజ్ఞ శర్మ వారి చేతుల మీదుగా గొల్లగూడ శారద రాష్ట్ర జాతీయ అంతర్జాతీయ అవార్డులను అందుకున్నారు. అనేక సామాజిక కార్యక్రమాలు, మహిళ హక్కులపరిరక్షణకు, నిరంతరం ప్రజల శ్రేయస్సు కోసం పనిచేస్తు ప్రభుత్వ అధికారుల మనలను పొందుతూ, ప్రజా ప్రతినిధుల మన్ననలు పొందుతూ తనదైన శైలిలో మహిళా సామాజిక ఉద్యమ సారథిగా నడుం బిగించి ముందడుగు వేస్తున్న ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరికి అండగా నిలుస్తూ ప్రత్యేకమైనటువంటి గుర్తింపును పొందిన గొల్లగూడ శారద అవార్డు రావడం పట్ల సంతోషాన్ని వ్యక్తం చేశారు. భవిష్యత్తులో కూడా మరిన్ని సామాజిక కార్యక్రమాలు చేపట్టి మహిళా సాధికారత కొరకు, ప్రజా హక్కుల కోసం నిరంతరం పని చేస్తూ ముందుకెళ్తానని తెలిపారు.

# ఇసుక అక్రమ రవాణాకు అడ్డు చెప్పేదేవరు..?

### కూపన్ ఒక్కటే..ట్రిప్పులు అనేకం..?




**వాస్తవ నేస్తం,బోనకల్:** మండల పరిధిలోని రాయన్నపెట ఇసుక రేవు నుంచి రోజుకు పదుల సంఖ్యలో ప్రభుత్వ అనుమతులు లేకుండా ట్రాక్టర్ల ద్వారా కొంతమంది ఇసుక మాఫియా ముఠా గుట్టు చప్పుడుగా అక్రమంగా ఇసుక తరలిస్తున్నారు. గత వారం రోజులుగా ట్రాక్టర్ల ద్వారా జోరుగా ఇసుక రవాణా జరుగుతున్నా రెవెన్యూ, పోలీసు అధికారులు మాత్రం ఏ మాత్రం పట్టించుకోవడం లేదని స్థానికులు వాపోతున్నారు. అక్రమ ఇసుక రాత్రి పగలు తేడా లేకుండా ఒక్క కూపన్ నుంచి నాలుగైదు ట్రిప్పుల ఇసుకను బయట వ్యక్తులకు అమ్ముకుంటూ సొమ్ము చేసుకుంటున్నారని స్థానికులు చర్చించుకుంటున్నారు. అక్రమార్కులు నిత్యం ఇసుకను తరలించడంతో ప్రభుత్వ ఆదాయానికి గండి పడడమే కాకుండా ప్రభుత్వం త్వరలో ప్రారంభించనున్న ఇందిరమ్మ గృహాల నిర్మాణానికి ఇసుక కొరత ఏర్పడనుందని మండల ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి అక్రమ ఇసుక రవాణా కు అడ్డు కట్ట వెయ్యాలని ప్రజల కోరారు. ఇట్టి విషయంపై తాహాసిల్దార్ అనిశెట్టి పున్నం చందర్ ను వివరణ కోరగా.. అనుమతులు లేకుండా అక్రమ ఇసుక రవాణా చేస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఒక కూపున్ కు ఒక ట్రిప్పు ఇసుకకు మాత్రమే అనుమతి ఉందని, కూపన్ లో ఉన్న సమయంలోనే లోపాలు జరపాలని అన్నారు. ఇదే విషయమై పోలీసు అధికారులతో కూడ చర్చించినట్లు తెలిపారు.

# కోదాడ పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దడమే లక్ష్యం

- కోదాడ పట్టణ అభివృద్ధిపై మంత్రి ఉత్తమ్,ఎమ్మెల్యే పద్మావతి సమీక్ష
- కోదాడ పట్టణ అభివృద్ధికి నిధులు మంజూరు





**వాస్తవ నేస్తం,కోదాడ:** పట్టణ అభివృద్ధి పనులపై భారీ నీటి పారుదల,సివిల్ సప్లై శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి మంగళవారం హైదరాబాదులో మున్సిపల్ చైర్ పర్సన్, అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కోదాడ పురపాలక సంఘంలో వివిధ అభివృద్ధి పనులు చేపట్టుటకు గాను తెలంగాణ అర్బన్ ఫైనాన్స్ ఇన్ఫ్రా స్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ (టీయుఎఫ్ఐడిసి) ద్వారా 20 కోట్ల రూపాయలు, అమృత్ పథకం ద్వారా మంచినీటి సరఫరాకు 25 కోట్ల రూపాయలు, శ్రీరంగాపురం, బాలాజీ నగర్ నందు రెండు అర్బన్ పబ్లిక్ హెల్త్ సెంటర్లు నిర్మించుటకు 2 కోట్ల 86 లక్షల రూపాయల నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. ఈనెల 23న మంజూరైన నిధులకు చేపట్టవలసిన పనులకు సంబంధించి శంకు స్థాపనకు తగిన ఏర్పాట్లు చేయవలసిందిగా అధికారులను ఆదేశించారు. పట్టణభి వృద్ధికి అవసరమైనన్ని నిధులు మంజూరు చేయిస్తానని మంచి ప్రణాళికతో అభివృద్ధి చేయాలని మంత్రి ఉత్తమ్, ఎమ్మెల్యే పద్మావతి తెలిపారు. ఈ సమీక్ష సమావేశంలో మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని. ప్రమీల, కమిషనర్. రమాదేవి, పబ్లిక్ హెల్త్ డి.ఈ.ఈ రమాదేవి లు పాల్గొన్నారు.

## ఆలయ నిర్మాణానికి రూ.51వేల విరాళం.!

- భక్తిభావాన్ని చాటుకున్న ఎం.డీ.ఆర్ ఫౌండేషన్ కో-ఫౌండర్ మాదిరి పృథ్వీరాజ్



**వాస్తవ నేస్తం,పటాన్చెరు:** ఎం.డీ.ఆర్ ఫౌండేషన్ కో ఫౌండర్ మాదిరి పృధ్వీరాజ్ తన భక్తిభావాన్ని చాటుకున్నారు. పటాన్ చెరు నియోజకవర్గం జిన్నారం మండలం లక్ష్మీపతి గూడెం గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న ఆంజనేయస్వామి స్వామి దేవాలయం కోసం రూ.51వేలు విరాళంగా అందించారు. ఫౌండేషన్ ద్వారా పటాన్ చెరు నియోజకవర్గంలో వివిధ సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్న ఆయన ప్రార్థన మందిరాల నిర్మాణానికి తన వంతుగా ముందుకుకొచ్చి సాయం అందించడాన్ని ఆలయ కమిటీ ప్రతినిధులు ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్, మాజీ సర్పంచ్, ఉప సర్పంచ్ గ్రామ పెద్దలు ఆలయ కమిటీ నిర్వాహకులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ని కలిసిన ప్రజలు



**వాస్తవ నేస్తం, కుత్బుల్లాపూర్:** ఎమ్మెల్సీ, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శంభీపూర్ రాజు ని కుత్బుల్లా పూర్ నియోజకవర్గం పరిధిలోని వివిధ బస్తీలు, కాలనీలకు చెందిన ప్రజలు నేడు శంభీపూర్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. వారి వారి ప్రాంతాల్లో మౌళిక వసతులను కల్పించాలని కోరగా ఎమ్మెల్సీ సానుకూ లంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే గడ్డం వినోద్



**వాస్తవ నేస్తం,బెల్లంపల్లి:** మంచిర్యాల జిల్లా తాండూర్ మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి శంకుస్థాపన చేశారు. మంగళవారం మాదారం టౌన్షిప్, రేచిని, కిష్టంపేట గ్రామపంచాయతీలలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. అనంతరం సుమంగళి ఫంక్షన్ హాల్ లో కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. అక్కడకు వచ్చిన కాక గడ్డం వినోద్ బ్రదర్స్ అభిమాని తాళ్లపల్లి శంకర్ గౌడ్ కనబడడంతో ఆత్మీయంగా పలకరించిన ఎమ్మెల్యే శంకర్ గౌడ్ ఇంటికివెళ్లి తేనీటి విందులో పాల్గొన్నారు. అనంతరం ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు దాసరి శ్రీనివాస్ ఎమ్మెల్యేను సన్మానించారు. ఈ సందర్భంగా అక్కడకు చేరుకున్న పార్టీ కార్యకర్తలు అభిమానులు ఎమ్మెల్యే తో కలిసి సెల్ఫీలు దిగారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి సాలిగామ మల్లేష్, సంయుక్త కార్యదర్శి శనిగారపు వినోద్, శ్రీకాంత్, కాంగ్రెస్ నాయకులు గట్టు మురలీధర్ రావు, సూరిబాబు, నాతరి స్వామి, మునిమంద రమేష్, జైన సాంబయ్య, సార్ల రమేష్, మైదం అనిల్, సాత నాగరాజు, సిద్దం రాజన్న, గట్టయ్య, అడప నవీన్, బోయిని కిరణ్, కోండగోర్ల అంజి, ప్రశాంత్, కోయ్యడ రవి, పుప్పాల కోహిల్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సాయిబాబా దేవాలయం వార్షికోత్సవ వేడుకలు



వాస్తవ నేస్తం,కూకట్పల్లి: కూకట్ పల్లి, ఆల్విన్ కాలనీ పరిధిలోని సాయి నగర్ ఈస్ట్ కాలనీలోనీ సాయిబాబా దేవాల యం 27వ వార్షికోత్సవ వేడుకలను 20వ తేదీ మంగళవారం ఘనంగా దేవాలయ కమిటీ సభ్యుల, ఆలయ అధ్యక్షులు కపిల్ రాజు, సెక్రెటరీ నరేందర్ రెడ్డి, సురభి రమేష్ రావు, మంగళ వారం ఆలయ ప్రాంగణంలో ఉదయం 9 గంటలకు పంచకుండా త్మక గురుకటాక్ష హెూమం, పదిన్నర గంటలకు లక్ష పుష్పార్చన కార్యక్రమం, మధ్యా హ్నం ఒకటి గంటలకు అన్న ప్రసాద కార్యక్రమాలు, సాయంత్రం ఆరున్నర గంటలకు బాబాకు కోలాటంతో పల్లకి సేవ, రాత్రి 9 గంటలకు శేజాటతి కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి కాలనీ వాసులు, చుట్టుపక్కల గ్రామ ప్రజలు, పెద్దలు భక్తులంద రూ పెద్ద సంఖ్యలో పాల్గొని బాబా ఆలయ 27వ వార్షికోత్సవ కార్యక్రమంలో పాల్గొని ఆ సాయిబాబా కృపకు పాత్రులు అయ్యారు. ఈ కార్యక్రమంలో సుబ్బారెడ్డి, సురభి రవీందర్రావు, ఆకుల వీరస్వామి, మేడ్చల్ జిల్లా బీసీ లీడర్ తెల్ల హరికృష్ణ, రాజిరెడ్డి, కూక ట్పల్లి విలేకరులు సోమిరెడ్డి, మారుతి, పవన్, తదితరులు పాల్గొన్నారు.

http://vaasthavanestham.com
వాస్తవ నేస్తం
తెలుగు దిన పత్రిక
ప్రతి సిరా చుక్కలో - వాస్తవం పక్కా...



# స్థానిక వార్తలు

## ఘనంగా శ్రీదేవి భూదేవి సమేత శ్రీ ఆదినారాయణ స్వామి బ్రహ్మోత్సవం



**వాస్తవ నేస్తం,పటాన్చెరు:** నియోజకవర్గంలోని జిన్నారం మండలం కొడకంచి గ్రామంలో ఘనంగా శ్రీదేవి భూదేవి సమేత శ్రీ ఆదినారాయణ స్వామి బ్రహ్మోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పటాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కాట శ్రీనివాస్ గౌడ్ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారిని దర్శించుకున్న తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం ఆలయ నిర్వాహకులు కాట శ్రీనివాస్ గౌడ్ ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళ దినోత్సవ వేడుకలకు ఎమ్మెల్యేకు ఆహ్వానం




**వాస్తవ నేస్తం,సంగారెడ్డి:** వీరశైవ లింగాయత్ సమాజం ఆధ్వర్యంలో సర్వాజనిక అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను వచ్చే నెల 10వ తేదీన నిర్వహించనున్నారు. ఈ వేడుకలకు సంగారెడ్డి శాసనసభ్యులు చింతా ప్రభాకర్ ను ఆహ్వాన పత్రికను అందజేసి మహిళలు ఆహ్వానించారు. సంగారెడ్డి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో చింత ప్రభాకర్ ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి ఆహ్వాన పత్రికను అందజేశారు. ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారు. కార్యక్రమంలో వీరశైవ లింగాయత్ మహిళలు పాల్గొన్నారు.

## ఎంపీ అభ్యర్థిత్వానికి మద్దతు ఇవ్వండి



**వాస్తవ నేస్తం,సంగారెడ్డి:** జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ ను సంగారెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రభు గౌడ్ మర్యాదపూర్వకంగా కలిసి మెదక్ ఎంపీ సీటు అభ్యర్థిత్వానికి మద్దతు ఇవ్వాలని ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ సానుకూలంగా స్పందించినట్లు ప్రభు గౌడ్ తెలిపారు. ప్రతిపాదనను అధిష్టానం దృష్టికి తీసుకెళ్తానని చింత ప్రభాకర్ తెలిపినట్లు ప్రభు గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సుధాకర్, వెంకటేశం, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## చింతా ప్రభాకర్ గెలుపుకై పాదయాత్ర.. మొక్కును చెల్లించుకున్న నాయకులు



**వాస్తవ నేస్తం,సంగారెడ్డి:** ఎమ్మెల్యేగా చింతా ప్రభాకర్ గెలిస్తే గణేష్ గడ్డ వరకు పాదయాత్రగా వస్తామని కొండాపూర్ బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు మొక్కుకున్నారు. సంగారెడ్డి ఎమ్మెల్యేగా చింతా ప్రభాకర్ గెలవడంతో మంగళవారం గణేష్ గడ్డ వరకు పాదయాత్ర చేస్తామని మొక్కులు తీర్చుకున్నారు. తేర్ పోల్ నుంచి గణేష్ గడ్డ దేవాలయం వరకు పాదయాత్ర చేసి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పాదయాత్రలో తెర్ పోల్ ఎంపిటిసి గీత మోహన్ గౌడ్, ఆత్మ కమిటీ డైరెక్టర్ శేఖర్, గ్రామ యూత్ అధ్యక్షులు, నారాయణ, గణేష్ గౌడ్, దీక్షిత్, శ్రీనివాస్ రెడ్డి, భారత్ వినోద్ గౌడ్, నందుగౌడ్, నిఖిల్ గౌడ్, శశిధర్ లు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యం





ఎమ్మెల్యే గడ్డం వినోద్
- బారెపల్లి లో సీసీ రోడ్లకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే
- ఘనంగా స్వాగతం పలికిన డుబ్బుల కళాకారుల సంఘం, గ్రామ ప్రజలు.

**వాస్తవ నేస్తం,బెల్లంపల్లి:** మంచిర్యాల జిల్లా తాండూర్ మండలం రేచిని గ్రామ పంచాయతీ పరిధిలోని బారెపల్లిలో ఎమ్మెల్యే గడ్డం వినోద్ రావడంతో గ్రామ ప్రజలు, డుబ్బుల కళాకారుల సంఘం వారు ఘనంగా స్వాగతం పలికారు. ఎన్నో సంవత్సరాలుగా ఎదురు చూస్తున్న సీసీ రోడ్ల మంజూరు చేయడంతో గ్రామ ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గడ్డం వినోద్ మాట్లాడుతూ.. గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు. పేద ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలన్నీ నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులపై మేయర్ సమీక్ష సమావేశం

**వాస్తవ నేస్తం,కుత్బుల్లాపూర్:** నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి అధ్యక్షతన కమీషనర్ రామకృష్ణ రావు, ఎస్.ఈ సత్యనారాయణ తో కలిసి ఎన్ఎంసి ఆయా విభాగాల అధికారులతో నేడు సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేషన్ పరిధిలో పలు అభివృద్ధి పనులు, పెండిగ్లో ఉన్న పలు నిర్మాణ అభివృద్ధి పనులు, కావాల్సిన నిధులు, అవసరమైన మౌలిక సదుపాయాల గురించి చర్చా సమావేశం నిర్వహించడం జరిగింది. భాగంగా మేయర్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారానికి కృషి, పెండింగ్ దశలో ఉన్న పలు నిర్మాణ అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. అదే విధంగా కార్పొరేషన్ పరిధిలో రోడ్లు, డ్రైనేజ్ లు, పార్క్ ల అభివృద్ధి, ట్రాఫిక్



ఇబ్బందులు నియంత్రణ, రోడ్ ప్యాచ్ వర్క్స్, విద్యుత్ తీగలకు అడ్డుగా పెరిగిన చెట్ల కొమ్మలు, వాటి తొలగింపు, లేక్ డెవలప్మెంట్, ఫుట్ పాత్ ల పై అక్రమ షాపులు, పండ్లు, ఇతర బండ్ల తొలగింపు, ఫాగింగ్, వీధి కుక్కల బెడద, ప్లాస్టిక్ కవర్ల నిషేదం తగు చర్యలు, ఇంటి పన్నుల బకాయిలు వాటి చెల్లింపు,వంటి విషయాలపై పరిపాలన, ఇంజనీరింగ్, టౌన్ ప్లానింగ్, శానిటేషన్, ఎలక్ట్రికల్, హార్టికల్చర్,ఆయా విభాగాల అధికారులతో చర్చించి సమీక్ష నిర్వహించారు. అనంతరం 33 డివిజన్ల శానిటేషన్ సూపర్వైజర్లతో ప్రత్యేక సమావేశంలో మాట్లాడుతూ ఎల్లప్పుడూ ఆయా డివిజన్ల పరిధిలోని అపార్ట్మెంట్స్, విల్లాలు, కాలనీలు, బస్తీలు, ఇతర సముదాయాలు ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉండే దిశగా చర్యలు చేపట్టాలని, ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి ప్రాంతాలలో శుభ్రతకు సంభందించి నెలకొన్న సమస్యలు అధికారుల సమన్వయంతో కృషి చేయాలని, కార్మికులు తమ విధుల నిర్వహణ పట్ల అప్రమత్తత, వంటి పలు అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎన్ఎంసి ఆయా విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే గాంధీ చేసిన వాక్యాలను తీవ్రంగా ఖండించిన కాంగ్రెస్ నాయకులు



**వాస్తవ నేస్తం,కూకట్పల్లి** శేరిలింగంపల్లి బిఆర్ఎస్ ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ జిహెచ్ఎంసి కౌన్సిల్లో కాంగ్రెస్ వాళ్ళు కొత్త బిచ్చగాళ్లు అంటు చేసిన వ్యక్యలను తీవ్రంగా ఖండించిన శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు ఏకాంత్ గౌడ్, చిరుమూర్తి రాజు, అల్వల భాస్కర్. గత 10 సంవత్సరాల నుండి మీరు అభివృద్ధి చేపటకనే, నేడు ప్రజాపాలన కాంగ్రెస్ ప్రభుత్వం పై కాంగ్రెస్ నాయకుల పై నమ్మకంతో శేరిలింగంపల్లి నియోజకవర్గలోని అనేక కాలనీ అసోసియేషన్ సభ్యులు, తమగోడునువిన్నవించుకుంటున్నారని, నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు ఏకాంత్ గౌడ్, చిరుమూర్తి రాజు, అల్వల భాస్కర్ అన్నరు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతు అభివృద్ధి అంటే స్కైవే లు, అండర్ పాస్ బ్రిడ్జిలు, కాదు, అని గత పది సంవత్సరాలలో బస్తిలలో, కాలనిలలో ఎక్కడి సమస్యలు అక్కడే ఉన్న యన్నారు, శేరిలింగంపల్లి నియోజకవర్గం లో ప్రజలు బిఆర్ఎస్ కు వ్యతిరేకంగా సుమారు 1,90,000 వేల ఓట్లు వేసి వారి కోపన్ని చూపించారాని గుర్తు చేశారు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలుగా నిత్యం ప్రజాల్లోనే ఉండే ప్రజా సేవకులం, అని ప్రజలు మా వైపు నమ్మకం చూపుతున్నారనే స్థానిక ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ అసహనానికి గురవుతున్నారని అన్నారు.

## వికసిత్ భారత్ కోసంమోదీ విజయ సంకల్ప యాత్ర

**వాస్తవ నేస్తం,సంగారెడ్డి:** జిల్లాలో 23వ తారీకు బీజేపీ బస్సు విజయ సంకల్ప యాత్ర సాయంకాలం ప్రవేశిస్తుందని, మంగళవారం సంకల్ప యాత్ర యొక్క సంగారెడ్డి, పటా న్చెరు నియోజకవర్గాలకు సంబంధించి సన్నాక సమావేశానికి బీజేపీ సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి గోదావరి అంజి రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి పులిమామిడి రాజు మాట్లాడుతూ.. మోదీ విజయ సంకల్ప రథ యాత్ర 23వ తేదీ సాయంత్రం ముత్తంగి చేరుకుంటుందని, 24వ తేదీ ఉదయం రుద్రారం గణేష్ గడ్డ నుండి కంది మీదిగా సంగారెడ్డి లో ప్రవేశిస్తుందని, తదుపరి ఓల్డ్ బస్టాండ్ అంబేద్కర్ చౌక్ వద్ద సమావేశం ఉంటుందన్నారు. బీజేపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వాగతం పలకాలన్నారు. కలిసి పని చేద్దాం విజయం సాధిద్దాం అనే నినాదంతో వికసిత్ భారత్ కోసం మూడో సారి మోదీని గెలిపించడం కోసం ఈ



విజయ సంకల్ప యాత్రను విజయ వంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యదర్శి రఘునందన్ రావు, సంగారెడ్డి అసెంబ్లీ ఇంచార్జ్ మరియు యాత్ర ప్రముఖ్ పులిమామిడి రాజు, ప్రభారీ దారం గురువారెడ్డి, పటాన్చెరు అసెంబ్లీ ఇంచార్జ్ దిలీప్ నాయక్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అదెల్లి రవీందర్, ఎడ్ల రమేష్, జిల్లా ప్రధాన కార్యదర్శులు కొల్కూరి రాజశేఖరరెడ్డి, ఓదెల మాణిక్ రావు, యాత్ర కో-కన్వీనర్ మురళీధర్ రెడ్డి, నెమలి కొండ హరీష్, మండల అధ్యక్షులు, పదాది కారి రాజు గౌడ్, కోవూరి సంగమేశ్వర్, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు పెరుమాళ్ళ పవన్, సెక్రటరీ రాకేష్ ఠాకూర్, ఎస్సీ మోర్చా అధ్యక్షులు యశ్వంత్, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

# శిక్షణలో అన్ని మెళుకువలు నేర్చుకోవాలి

**అదనపు ఎస్పీ సంజీవ రావ్**

**వాస్తవ నేస్తం,సంగారెడ్డి:** జిల్లా పోలీసు శాఖకు కీర్తి ప్రతిష్టలు తీసుకువచ్చే విధంగా క్రమశిక్షణతో నడుచుకోవాలని ట్రైనీ కానిస్టేబుళ్ళకు సూచించిన జిల్లా అదనపు ఎస్పీ సంజీవ రావ్ సూచించారు. పోలీసు ఉద్యోగాలకు ఎంపికై శిక్షణ కొరకు వెళుతున్న అభ్యర్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ.. పోలీస్ కానిస్టేబుళ్లు గా ఎంపికై బేసిక్ ట్రైనింగ్ లో భాగంగా పిటిసి మేడ్చల్, పిటిసి వరంగల్, డిటిసి నల్గొండ, డిటిసి అదిలాబాద్, సిటిసి కరీంనగర్ వివిధ ట్రైనింగ్ సెంటర్లకు వెళుతున్న మొత్తం 472 మంది స్టయిఫండరీ ట్రైనీ పోలీసు కానిస్టేబుళ్లకు కిట్ ఆర్టికల్స్ అందజేశారు. శిక్షణ కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేసి సంగారెడ్డి జిల్లా పోలీసు శాఖకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ అడ్మిన్ రాజశేఖర్



రెడ్డి, ఎస్బీ ఇన్స్పెక్టర్ భాస్కర్, కంట్రోల్ రూమ్ ఇన్స్పెక్టర్ లు నాయక్, ఆర్.ఎస్.ఐ. మహేశ్వర్ రెడ్డి, సూపరింటెండెంట్ వెంకటేశం, అశోక్ మినిస్టీరియల్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

http://vaasthavanestham.com

వాస్తవ నేస్తం
తెలుగు దిన పత్రిక
ప్రతి సిరా చుక్కలో - వాస్తవం పక్కా..



# స్థానిక వార్తలు


## భారత కార్ల మార్కెట్‌లోకి దూసుకొస్తున్న జపాన్ కంపెనీ

మన దేశంలోని కార్ల మార్కెట్‌పై మరో విదేశీ కంపెనీ కన్నేసింది. ఇక్కడి లోకల్ కంపెనీతో టై అప్ అయ్యి తన వ్యాపార సామ్రాజ్యాన్ని విస్తరించాలని చూస్తోంది. ఆ కంపెనీ పేరు మిత్సుబిషి కార్ప్. ఇది జపాన్ దేశంలో ప్రముఖ ట్రేడింగ్ హౌస్. అన్ని కుదిరితే ఈ ఏడాది వేసవిలోనే మన దేశంలో కార్ల విక్రయ వ్యాపారంలోకి అడుగు పెట్టాలని యోచిస్తోంది. ఈ మేరకు దేశంలోని కార్ల డీలర్‌షిప్‌లను నిర్వహిస్తున్న ప్రధాన కార్ల విక్రయదారు టీవీఎస్ మొబిలిటీలో 30 శాతానికి పైగా వాటాను కొనుగోలు చేసింది. ఈ మేరకు తన కార్యకలాపాలను ఈ వేసవి నుంచి ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు పలు ఆన్ లైన్ నివేదికలు స్పష్టం చేస్తున్నాయి. మిత్సుబిషి చేసుకున్న ఒప్పందం ప్రకారం టీవీఎస్ మొబిలిటీ తన కార్ల విక్రయ వ్యాపారాన్ని నిలిపివేయాల్సి ఉంది. మిత్సుబిషి టీవీఎస్ సంస్థలో 30 శాతానికి పైగా వాటాను తీసుకుంటుంది అంటే పెట్టుబడి 5 బిలియన్ల నుండి 10 బిలియన్ యెన్ (33 మిలియన్ డాలర్ల నుంచి 66 మిలియన్ డాలర్లు) మధ్య ఉంటుందని అంచనా వేస్తున్నారు. అయితే ఇది కొన్ని నియంత్రణ ఆమోదాలకు లోబడి ఉంటుంది. పెట్టుబడిని ఖరారు చేసిన తర్వాత మిత్సుబిషి తన ఉద్యోగులను డీలర్‌షిప్‌కు పంపాలని యోచిస్తోందని నివేదికలు చెబుతున్నాయి. టీవీఎస్ మొబిలిటీకి




ప్రస్తుతమున్న150 అవుట్‌లెట్‌లను ఉపయోగించి ప్రతి కార్ బ్రాండ్‌కు ప్రత్యేక షోరూమ్‌లను సృష్టిస్తుంది. ఇప్పటికే టీవీఎస్ లైనప్‌లో ఉన్నహెూండా కార్ల అమ్మకాలను పెంచడంపై మొదట దృష్టి పెట్టనున్నట్లు చెబుతున్నారు. జపనీస్ కార్ బ్రాండ్‌లు, మోడల్‌ల శ్రేణిని మెరుగుపరచడానికి మిత్సుబిషి జపనీస్ ఆటోమేకర్‌లతో చర్చలు జరుపుతున్నట్లు తెలుస్తోంది.

## గూగుల్‌లో వేతనాలు మూడు రెట్లు పెంపు!





ద్రవ్యోల్బణ భయాలు క్రమంగా పెరుగుతున్నాయి. దాంతో చాలా టెక్ కంపెనీలు కాస్ట్‌కటింగ్ పేరిట ఉన్న ఉద్యోగులకు ఉద్వాసన పలకడం, వేతనాల్లో కోత విధించడం వంటి చర్యలకు పూనుకుంటున్నాయి. అందుకు భిన్నంగా గూగుల్ కీలక నిర్ణయం తీసుకుంటుంది. మంచి నైపుణ్యాలు కలిగి ఉండే ఉద్యోగార్థులకు మరింత జీతం ఎక్కువ ఇచ్చైనా వారి సేవలు వినియోగించుకునేందుకు ముందుకొస్తుంది. తాజాగా ఒక నిపుణుడిని అట్టేపెట్టుకునేందుకు టెక్ దిగ్గజం గూగుల్ అతడి జీతాన్ని 300 శాతం పెంచేందుకు సిద్ధమయ్యింది. గూగుల్‌లో పనిచేస్తున్న సదరు నిపుణుడు పర్‌ప్లెక్సిటీ ఏఐకి మారాలని నిర్ణయించుకున్నాడు. దాంతో గూగుల్ అతడి జీతాన్ని గణనీయంగా పెంచడం ద్వారా ఆ ఉద్యోగ మార్పును నిలువరించిందని పర్‌ప్లెక్సిటీ సీఈఓ అరవింద్ శ్రీనివాస్ ఇటీవల బిగ్ టెక్నాలజీ పాడ్‌కాస్ట్‌లో వెల్లడించారు. ఐఐటీ మద్రాస్ పూర్వ విద్యార్థి అయిన శ్రీనివాస్ 'ప్రధాన టెక్ కంపెనీలు తమ కీలక నిపుణులను నిలబెట్టుకునేందుకు ఎలా ప్రవర్తిస్తాయన్న విషయాన్ని' వివరించేందుకు ఉదాహరణగా ఈ సంఘటనను తెలిపారు. ఆ నిపుణుడికి కృత్రిమమేధ (ఏఐ) విభాగంతో ప్రత్యక్ష సంబంధం లేదనీ, సెర్చ్ బృందంలో సభ్యుడిగా ఉన్నారని శ్రీనివాస్ పేర్కొన్నారు. అయినా, ఏఐ సంస్థకు మారేందుకు ప్రయత్నించినప్పుడు గూగుల్ ఈ చర్యలకు పూనుకుందన్నారు. టెక్ పరిశ్రమలో తొలగింపుల గురించి ఆయన మాట్లాడుతూ.. కంపెనీ ఉత్పాదకతకు పెద్దగా ఉపకరించకున్నా, అధిక జీతాలు పొందుతున్న ఉద్యోగులనే లక్ష్యంగా చేసుకుంటున్నాయని పేర్కొన్నారు. ఈ ఏడాది జనవరిలో ఐటీ రంగంలో 32,000 మంది ఉద్యోగులను తొలగించినట్లు తెలిసింది.

## దుబాయ్ విమానాశ్రయంలో అత్యధిక ప్రయాణికులు మనోళ్లే




**దుబాయ్:** అంతర్జాతీయ ప్రయాణాల పరంగా, ప్రపంచంలోనే అత్యంత రద్దీగా ఉండే దుబాయ్ అంతర్జాతీయ విమానాశ్రయం ద్వారా ప్రయాణించిన వారిలో అత్యధికులు భారతీయులని విమానాశ్రయ అధికారులు ప్రకటించారు. 2023లో మొత్తం 1.19 కోట్ల మంది భారతీయులు ఈ విమానాశ్రయం మీదుగా ప్రయాణించారు. దుబాయ్ ఎయిర్‌పోర్ట్ వార్షిక అంచనాలకు మించి ప్రయాణాలు నమోదుకాగా... రద్దీ కొవిడ్ మునుపటి స్థాయిలకు చేరింది. 2023లో ఇక్కడి మొత్తం ప్రయాణికుల సంఖ్య 31.7% వృద్ధితో 8.69 కోట్లుగా ఉంది. 2019లో కొవిడ్ రాక ముందు 8.64 కోట్ల మంది ప్రయాణించారు. 2023 ద్వితీయార్థంలో ప్రయాణికుల సంఖ్యా పరంగా బలమైన వృద్ధి కనిపించిందని, మొత్తం ప్రయాణికుల సంఖ్య 4.54 కోట్లుగా నమోదైనట్లు దుబాయ్ ఎయిర్‌పోర్ట్ పేర్కొంది. గతేడాది నాలుగో త్రైమాసికంలో ప్రయాణికుల సంఖ్య 2.24 కోట్లు కాగా.. ఒక్క డిసెంబరులో 78 లక్షలుగా ఉంది. భారత్ తర్వాత అత్యధికంగా సౌదీ అరేబియా (67 లక్షలు), బ్రిటన్ (59 లక్షలు), పాకిస్థాన్ (42 లక్షలు), అమెరికా (36 లక్షలు), రష్యా (25 లక్షలు), జర్మనీ (25 లక్షలు) నుంచి ప్రయాణించారు. దుబాయ్ నుంచి లండన్‌కు అత్యధికంగా 37 లక్షల మంది ప్రయాణించారు. రియాద్‌కు 26 లక్షలు, ముంబయికి 25 లక్షల మంది వెళ్లారు.

## భారీ షాక్ ఇచ్చిన బంగారం ధరలు..



బంగారం ధరలు మరోసారి షాక్ ఇచ్చాయి. శుభకార్యాల వేళ ధరలు పెరగడంపై కొనుగోలుదారులు ఆందోళన చెందుతున్నారు. అంతర్జాతీయం బంగారం ధరలు స్పాట్ గోల్డ్ ఔన్స్ కు 2017 డాలర్లు నమోదైంది. సిల్వర్ ఔన్స్ కు 22.97 డాలర్ల ట్రేడ్ అవుతోంది. 2024 ఫిబ్రవరి 20వ తేదీన ధరలు ఎలా ఉన్నాయంటే? బులియన్ మార్కెట్ ప్రకారం.. ఫిబ్రవరి 20న ఓవరాల్ గా 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.57,460గా నమోదైంది. 24 క్యారెట్ల పసిడి 10 గ్రాములకు రూ.62,680 గా ఉంది. ఫిబ్రవరి 19న 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం రూ.57,200తో విక్రయించారు. 10 గ్రాముల బంగారానికి సోమవారం కంటే మంగళవారం రూ.250 మేర పెరిగింది. దేశంలోని ప్రధాన నగరాల్లో బంగారం ధరలు ఎలా ఉన్నాయో చూద్దాం.. న్యూఢిల్లీలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.57,610 ఉండగా.. 24 క్యారెట్ల గోల్డ్ రూ.62,830గా నమోదైంది.ఆర్థిక రాజధాని ముంబైలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం రూ.57,460 కొనసాగుతోంది. 24 క్యారెట్లు రూ.62,680 పలుకుతోంది. చెన్నైలో 22 క్యారెట్ల బంగారం 10 గ్రాములకు రూ.58,010 పలుకుతోంది. 24 క్యారెట్ల 10 గ్రాములకు రూ.63,280తో విక్రయిస్తున్నారు. బెంగుళూరులో 22 క్యారెట్ల బంగారం 10 గ్రాములకు రూ.57,460 పలుకుతోంది. 24 క్యారెట్ల 10 గ్రాములకు రూ.62,680తో విక్రయిస్తున్నారు. హైదరాబాద్ లో 22 క్యారెట్ల బంగారం 10 గ్రాముల ధర రూ.57,460తో విక్రయిస్తున్నారు. 24 క్యారెట్ల 10 గ్రాములకు రూ.62,680తో విక్రయిస్తున్నారు.



## ఐపీఎల్‌లో రీఎంట్రీ పక్కా!

ఐపీఎల్ -17 సీజన్ షెడ్యూల్ కోసం వేచి చూస్తున్న భారత క్రికెట్ అభిమానులకు డబుల్ హ్యాపీ న్యూస్ అందనుంది. త్వరలోనే ఈ లీగ్ 17వ సీజన్ షెడ్యూల్ విడుదలవనుండగా.. సుమారు ఏడాదిన్నరగా గాయం కారణంగా క్రికెట్‌కు దూరమైన యువ వికెట్ కీపర్ రిషభ్ పంత్ రీఎంట్రీ ఇవ్వనున్నాడు. 2022 డిసెంబర్ 30న ఢిల్లీ నుంచి ఉత్తరాఖండ్ వెళు_న్న పంత్.. కారు డివైడర్‌కు ఢీకొట్టడంతో తీవ్ర గాయాలపాలైన విషయం విదితమే. ఆస్పత్రి నుంచి డిశ్చార్జి అయిన పంత్.. ప్రస్తుతం బెంగళూరులోని జాతీయ క్రికెట్ అకాడమీ (ఎన్‌సీఏ)లో రిహాబిటేషన్ పొందుతున్నాడు. దాదాపు పూర్తి ఫిట్నెస్ సాధించిన ఈ ఉత్తరాఖండ్ కుర్రాడు.. ఆలూరు (ఎన్‌సీఏ సెంటర్) లో వార్మప్ గేమ్స్ కూడా ఆడటం మొదలుపెట్టాడు. సుమారు ఏడాదిన్నర తర్వాత క్రికెట్ ఆడుతున్న పంత్.. ఆలూరులో నిర్వహించిన వార్మప్ గేమ్‌లో చురుకుగా కదిలినట్టు ఎన్‌సీఏ వర్గాలు చెబుతున్నాయి. అతడు ఐపీఎల్-17లో కమ్‌బ్యాక్ ఇచ్చేందుకు సిద్ధమవుతున్నాడని ఎన్‌సీఏ పరోక్షంగా హింట్ ఇచ్చింది. 26 ఏండ్ల పంత్.. ఢిల్లీ క్యాపిటల్స్‌కు 2022 సీజన్ దాకా ఆ జట్టుకు సారథిగా వ్యవహరించిన విషయం తెలిసిందే. 15 నెలల పాటు క్రికెట్‌కు దూరమైన పంత్.. ప్రాక్టీస్ మొదలుపెట్టడాని తెలియగానే ఢిల్లీ క్రికెట్ ఫ్యాన్స్ హర్షం వ్యక్తం చేస్తున్నారు. గత సీజన్‌లో పంత్ లేకపోవడంతో పాటు పృథ్వీ షా ఫామ్ కోల్పోవడం, ఇతరత్రా కారణాలతో ఆ జట్టు దారుణ పరాభవాలను మూటగట్టుకుంది. ఆ సీజన్‌లో ఢిల్లీని వార్నర్ నడిపించాడు. ఐపీఎల్ ఆరంభానికి మరో నెల రోజుల సమయమే ఉండటంతో ఆ లోపు పంత్ పూర్తి ఫిట్‌నెస్ సాధిస్తాడా..? సాధించినా భవిష్యత్ అవసరాల రీత్యా బీసీసీఐ అతడికి ఐపీఎల్ ఆడేందుకు అనుమతినిస్తుందా..? అనేది అనుమానమే. ఒకవేళ ఐపీఎల్ వరకు పూర్తి ఫిట్నెస్ సాధిస్తే పంత్‌ను వికెట్ కీపర్‌గా కాకుండా ప్యూర్ బ్యాటర్‌గా బరిలోకి దించాలనే వాదన ఉంది. దీనిపై పూర్తి వివరాలు రాబోయే రోజుల్లో వెల్లడవనున్నాయి.

## స్పోర్ట్స్

## రెండు మ్యాచ్‌లు పోతే పోయినయి.. కానీ దానిని వీడొద్దు





భారత పర్యటనలో ఉన్న ఇంగ్లండ్ జట్టు ఐదు టెస్టు మ్యాచ్‌ల సిరీస్‌లో భాగంగా తొలి టెస్టులో నెగ్గినా రెండు, మూడు టెస్టులలో ఓటమిపాలైంది. రాజ్‌కోట్ టెస్టులో అయితే ఆ జట్టు 434 పరుగుల తేడాతో అవమానకర పరాభవాన్ని పొందింది. రాజ్‌కోట్ టెస్టు తర్వాత ఇంగ్లండ్ ఆటతీరు అయిన 'బజ్‌బాల్' అప్రోచ్‌పై స్వదేశంలోనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇంగ్లండ్ మాజీలు జెఫ్రీ బాయ్‌కాట్, మైఖేల్ వాన్, నాసిర్ హుస్సేన్ వంటి వాళ్లు ఇంగ్లండ్ ఆటగాళ్ల ఆటతీరును తూర్పారాబడుతున్నారు. స్వదేశంలోనే తీవ్ర విమర్శల పాలవుతున్న బెన్ స్టోక్స్ సేనకు ఆస్ట్రేలియా మాజీ సారథి మైఖెల్ క్లార్క్ అండగా నిలిచాడు. భారత్‌తో రెండు టెస్టులు ఓడినంత మాత్రానా ఆ జట్టు అధైర్యపడాల్సిన అవసరం లేదని, బజ్‌బాల్ అప్రోచ్‌ను వీడకూడదని అన్నాడు. క్లార్క్ మాట్లాడుతూ%ొా% 'ఇలాంటి సమయంలోనే ఇంగ్లండ్ క్రికెట్ జట్టు తమకు తాము మద్దతుగా నిలవాలి. ఇదే (బజ్‌బాల్) మీ ఆటతీరు అయితే బయట జనాలు ఏమనుకుంటున్నారో మీకు అనవసరం. మీ ఆట మీరు ఆడండి. ఈ సిరీస్‌లో తిరిగి పుంజుకోవాలన్నా, మిగిలిన రెండు మ్యాచ్‌లను గెలవాలన్న మీకు మీరే అండగా నిలవాలి. అధైర్యపడొద్దు..' అని వ్యాఖ్యానించాడు. హైదరాబాద్‌లో భారత్‌ను స్పిన్ ఉచ్చులో బంధించిన ఇంగ్లండ్.. వైజాగ్‌లో అలాగే రిపీట్ చేద్దామనుకుని బుమ్రా మ్యాజిక్‌తో బొక్కబోర్లా పడింది. ఇక తాజాగా రాజ్‌కోట్ టెస్టులో ర్యాష్ షాట్‌లు, నిర్లక్ష్యంగా ఆడి వికెట్లను సమర్పించుకుంది. నాలుగు రోజులు బ్యాటింగ్‌కు అనుకూలించిన పిచ్‌పై ఇంగ్లండ్ 40 ఓవర్లకే కుదేలైంది. నాలుగో రోజు రవీంద్ర జడేజా స్పిన్ మాయాజాలానికి తట్టుకోలేక విలవిల్లాడింది.

# కీర్తి సురేష్ కూడా వాటికి రెడీ..



మహానటి కీర్తి సురేష్ బాలీవుడ్ కి ప్రమోట్ అయ్యింది. ఇన్నాళ్లు సౌత్ సినిమాలతో అలరించిన అమ్మడు ఇప్పుడు బీ టౌన్ ఆడియన్స్‌ని కూడా మెప్పించాలని చూస్తుంది. కీర్తి సురేష్ హిందీలో చేస్తున్న మొదటి సినిమా బేబీ జాన్. ఈ సినిమాలో వరుణ్ ధావన్ తో అమ్మడు జత కడుతుంది. అయితే సౌత్ లో సినిమాల్లో గ్లామర్ సైడ్ పర్వాలేదు అనిపించిన కీర్తి సురేష్ ఇక్కడ హీరోలతో లిప్ లాక్స్ మాత్రం నో అనేసింది. కానీ బాలీవుడ్ కి వెళ్లగానే అక్కడ మాత్రం వాటికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చేసిందట. కీర్తి సురేష్ నటిస్తున్న బేబీ జాన్ సినిమాలో వరుణ్ ధావన్ తో అమ్మడు లిప్ లాక్ సీన్స్ ఉంటాయని తెలుస్తుంది. బేబీ జాన్ సినిమాలో కీర్తి సురేష్ లిప్ లాక్ ఉంటుందని తెలుసి ఆమె ఫ్యాన్స్ హర్ట్ అవుతున్నారు. తెలుగు, తమిళ భాషల్లో ఇన్ని సినిమాలు చేసినా సరే కీర్తి సురేష్ ఇక్కడ ఏ హీరోకి లిప్ లాక్ ఇవ్వలేదు. బాలీవుడ్ వెళ్లగానే అక్కడ అందుకు ఓకే అనేసింది. అయితే సినిమాలో క్యారెక్టర్ డిమాండ్ మేరకు కీర్తి అందుకు ఒప్పుకుందని అంటున్నారు. ముందు లిప్ లాక్ కి కీర్తి సురేష్ నో చెప్పినా తర్వాత అందుకు ఓకే అనేసిందట. అంతేకాదు ఈ సినిమాలో లిప్ లాక్ ఉన్నందుకు అమ్మడు రెమ్యునరేషన్ కూడా భారీగానే డిమాండ్ చేసిందని తెలుస్తుంది. మొత్తానికి మహానటి కూడా అదరచుంబనం చేయడం ఆమె ఫ్యాన్స్ కి కిక్ ఇస్తుంది.

# బాలీవుడ్ హీరోయిన్ల గుట్టు విప్పిన ప్రియమణి



సెకండ్ ఇన్నింగ్‌లో ప్రియమణి దూసుకెళ్తోంది. హీరోయిన్‌గా కెరీర్ ముగిసిపోయిన సమయంలో వచ్చిన ఫ్యామిలీమ్యాన్ వెబ్‌సిరీస్ ఆమెకు బూస్టప్ ఇచ్చింది. ఇప్పుడు ఓటీటీలో వరుస హిట్స్‌తో దూసుకెళ్తోంది. ముఖ్యంగా బాలీవుడ్‌లోనూ మంచి పేరే తెచ్చుకుంది. ఈ క్రమంలో బాలీవుడ్ స్టార్స్ గురించి సీక్రెట్స్ బయటపెట్టింది. భామా కలాపం 2 ప్రమోషన్స్‌లో పాల్గొన్న ప్రియమణి.. పలువురు హిందీ హీరోయిన్ల గుట్టు రట్టు చేసింది. ఎయిర్‌పోర్టులు, జిమ్‌ల దగ్గర సెలబ్రెటీలు కనబడగానే ఫొటోగ్రాఫర్లు పరిగెత్తుకెళ్లి మరీ ఫొటోలు తీస్తుంటారు. సెలబ్రెటీల స్టిల్స్ కోసం ఫొటోగ్రాఫర్స్ ఎగబడుతుంటారు. దీన్ని పపరాజీ కల్చర్ అని కూడా అంటుంటారు. అప్పుడప్పుడు సోషల్‌మీడియాలో వైరల్ అయ్యే ఇలాంటి సీన్స్ మనం చూసే ఉంటాం. అయితే సరిగ్గా హీరోయిన్లు ఎయిర్‌పోర్టు నుంచి వస్తుంటూనే.. ఎయిర్‌పోర్టులోకి వెళ్తుంటేనో ఫొటోగ్రాఫర్లకు ఈ విషయం ఎలా తెలుస్తోంది. ఫొటోగ్రాఫర్లు రోజంతా ఎయిర్‌పోర్టులు, జిమ్‌ల దగ్గర పడిగాపులు కాస్తుంటారా? అనే అనుమానం చాలామందికి వచ్చే ఉంటుంది. అయితే దీని వెనుక ఉన్న సీక్రెట్‌నే ప్రియమణి బయటపెట్టింది. సెలబ్రెటీలే డబ్బులిచ్చి ఇలా ఫొటోలు తీయించుకుంటారని తెలిపింది. ఇదంతా పీఆర్ స్ట్రాటజీ అని.. వాళ్లే సెలబ్రెటీల గురించి సమాచారం అందించి, పనైపోయాక డబ్బులు ఇస్తారని ప్రియమణి షాకింగ్ విషయాన్ని బయటపెట్టింది. జవాన్ సినిమా చేసిన తర్వాత ముంబైకి వెళ్తే ఓ ఏజెన్సీ వ్యక్తి తనకు కలిసి ఈ విషయం చెప్పాడని ప్రియమణి తెలిపింది. ఈ పపరాజీ కల్చర్‌కు సంబంధించి ఎంత ఖర్చవుతుందనే దానిపై ఛార్జీల వివరాలు కూడా పంపించారని పేర్కొంది.

# అలా ఇంటికి వెళ్తే ఆ అనుభూతి వేరు



ఇటీవల కాలంలో ఇండస్ట్రీలో కొన్ని దశాబ్దాల నుంచి స్టార్ హీరోలు కొనసాగుతున్న స్టార్స్ వారసులు చిత్ర పరిశ్రమకు హీరోలుగా పరిచయం అవడం చూస్తూనే ఉన్నామ్. అయితే ఇలా ఎంతోమంది ఇక హీరోలుగా ఇండస్ట్రీకి పరిచయమయ్యారు. కానీ ఇక స్టార్స్ వారసులుగా ఇండస్ట్రీకి హీరోయిన్స్ గా పరిచయమైన వారు మాత్రం చాలా తక్కువే అని చెప్పాలి. అలాంటి వారిలో శృతిహాసన్ కూడా ఒకరు. లోకనాయకుడిగా తన నటనతో సినీ ప్రేక్షకులందరినీ కూడా మంత్రముగ్ధులను చేసి ఇప్పటికి స్టార్ హీరోగా హవా నడిపిస్తున్న కమల్ హాసన్ నట వారసురాలిగా ఇండస్ట్రీకి పరిచయమైంది శృతిహాసన్. ఇండస్ట్రీకి ఎంట్రీ ఇచ్చిన తక్కువ సమయంలోనే మంచి గుర్తింపును సంపాదించుకుంది అని చెప్పాలి. ఇక టాలీవుడ్ లోని స్టార్ హీరోలు అందరి సినిమాల్లో నటించి ఎన్నో బ్లాక్బస్టర్లను ఖాతాలో వేసుకుంది. అయితే కెరీర్ సాఫీగా సాగిపోతుంది అనుకుంటున్నా సమయంలోనే ఏకంగా లైవ్ మ్యూజిక్ అంటూ కొన్నాళ్లపాటు చిత్ర పరిశ్రమకు దూరమైంది కానీ మళ్ళీ రవితేజ హీరోగా నటించిన క్రాక్ సినిమాతో టాలీవుడ్ లోకి రీ ఎంట్రీ ఇచ్చింది. ఇక తర్వాత ప్రభాస్ సినిమాతో మరో బ్లాక్ బస్టర్ ఖాతాలో వేసుకుంది. ఇక ఇప్పుడు వరుస సినిమాలు చేస్తూ దూసుకుపోతుంది శృతిహాసన్. కెరియర్ లో ఎంతో బిజీ బిజీగా గడుపుతుంది అని చెప్పాలి. ఈ క్రమంలోనే ఇటీవల ఒక ఇంటర్వ్యూలో పాల్గొన్న శృతిహాసన్ ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. లీడ్ రోల్‌లో చేసిన లేదంటే వేరే వాళ్ళ చిత్రాల్లో నటించిన పాత్రకు న్యాయం చేసేందుకు 100% కష్టపడతాను అంటూ శృతిహాసన్ తెలిపింది. అలా కష్టపడి పనిచేయడమే నాకు ఎంతో ఇష్టం అంటూ చెప్పుకొచ్చింది. ఎందుకంటే మానసికంగా శారీరకంగా అలసిపోయి ఇంటికి వెళ్తే ఆ అనుభూతి మాటల్లో చెప్పలేని విధంగా ఉంటుంది. ఇక రోజు చివరిలో నాకు అలసిపోలేదు అనిపించింది అంటే ఆ అనుభవం ఎంతో చెత్తగా అనిపిస్తూ ఉంటుంది అంటూ శృతిహాసన్ తెలిపింది. ప్రస్తుతం ఈ ముద్దుగుమ్మ అడవి శేష్ హీరోగా నటిస్తున్న డెకాయిట్ మూవీలో నటిస్తోంది.

# ఇద్దరు స్నేహితుల కథే ‘హద్దు లేదురా’



ఆశిష్ గాంధీ, అశోక్, వర్ష, హ్రితిక ప్రధానపాత్రధారులుగా రూపొందుతోన్న చిత్రం ‘హద్దు లేదురా’. రాజశేఖర్ రావి దర్శకుడు. వీరేష్ రాజుల బళ్లారి నిర్మాత. ఈ సినిమా టీజర్‌ను హైదరాబాద్‌లో విడుదల చేశారు. ఆశిష్‌గాంధీ మాట్లాడుతూ ‘ఈ సినిమా కచ్చితంగా ప్రేక్షకులను అలరిస్తుంది. ఇదొక అద్బుతమైన కథ. దర్శకుడు, నేను స్నేహితుల్లా ట్రావెల్ అయ్యాం.నిర్మాత వీరేశ్ చాలా సపోర్ట్ చేశారు. సాంకేతికంగా కూడా నెక్ట్స్ లెవల్లో ఉంటుందీ సినిమా’ అన్నారు. కృష్ణార్జునులు లాంటి ఇద్దరు స్నేహితులు వారికి వచ్చిన సమస్యలని ఎలా పరిష్కరించుకున్నారు? అనే ప్రశ్నకు సమధానమే ఈ సినిమా అని, యువతరానికి నచ్చే సినిమా ఇదని దర్శకుడు చెప్పారు. స్నేహం నేపథ్యంలో సినిమాలన్నీ ఎక్కువశాతం విజయాలను అందుకున్నాయని, అదే దారిలో ఈ సినిమా కూడా విజయం సాధిస్తుందని మరో అశోక్ నమ్మకం వ్యక్తం చేశారు. ఈ సినిమా తనకు చాలా ప్రత్యేకమైనదని కథానాయిక హ్రితిక చెప్పారు. ఇంకా చిత్ర యూనిట్ మొత్తం ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

Vaasthava Nestham Telugu daily: Printed, Published Edited and Owned by: SYED QAMAR, Village: Adegonv ( K ), MDL: Ichoda, Dist: Adilabad, State: Telangana, Pin Code: 504307, Printed at AR printers, Village: Adegonv ( K ), MDL: Ichoda, Dist: Adilabad, State: Telangana, Pin code: 504307, TITLE CODE: TELMUL/2023/85744, EDITOR: SYED QAMAR Contact Number: 8099779988, Email: vntelugudaily@gmail.com, vaasthavanestham.com